రిపోర్టర్లు కావలెను
'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
Web Site : akankshanews.com
: akankshanewsdaily@gmail.com
ఆకాంక్ష దైలీ దినపత్రిక
స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

# ఆకాంక్ష
తెలుగు డైలీ దినపత్రిక

రామాంజనేయ దస్తావేజు లేఖరి
రామగుండం సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగ
డాక్యుమెంట్ రైటర్
రిజిస్ట్రేషన్లు, E.C లు,
దస్తావేజుల నకల్, మార్కెట్ వ్యాల్యు,
మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు చేయబడును.

పబ్లిషింగ్ : విజయవాడ బుధవారం 14 -05-2025 సంపుటి ; 01 సంచిక ;156 ఎడిటర్ : పెనుగొండ సతీష్ పేజీలు ; 08 వెల ; 5 రూ/-
published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla

# ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే



## ప్రపంచమంతా మార్మోగిన ఆపరేషన్ సిందూర్ నినాదం

- అది మన సంప్రదాయం.. విధానం కూడా
- వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా
- యుద్ధక్షేత్రంలో జై భారత్ మాతా నినాదాలు
- ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన మోదీ
- సైనికులకు సెల్యూట్ చేసి ముచ్చటించిన ప్రధాని





**చండీఘడ్,మే13(ఆకాంక్ష):** ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్రదాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నారన్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచమంతా మార్మోగు తోందని తెలిపారు. మంగళవారం పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ సందర్భంగా సైనికులతో ఆయన మాట్లాడారు. అనంతరం సైనికులను ఉద్దేశించి ప్రసంగించారు. మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమన్నారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ ప్రశంసల జల్లు కురిపించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని.. ఈ జయ జయ ద్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.'భారత్ మాతాకీ జై' నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. అది శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలకు ఎన్ని ప్రశంసలు చేసినా తక్కువే. అణు బ్లాక్‌మెయిల్‌ను అపహాస్యం చేసింది. భారత శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశాం. ఆకాశం నుంచి పాతాళం వరకు ఆ నినాదం మార్మోగింది. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా. ప్రతి భారతీయుడు సైన్యానికి మద్దతుగా నిలబడ్డాడు. భారత సేనలకు కృతజ్ఞతలు చెప్తున్నాడు.

మిగతాది 2 లో...

## ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కండి

### వరంగల్‌ నేతలకు కెటిఆర్‌ పిలుపు



**హైదరాబాద్, మే13 (ఆకాంక్ష):** తెలంగాణ రాష్ట్రాన్ని పీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ప్రజలకు వివరించండి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో నిర్వహించిన కీలక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. వాగు దాటే దాక ఓడ మల్లన్న.. వాగు దాటినంక బోడి మల్లన్న అన్నట్టు- రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన ఉందన్నారు. వరంగల్ సభతో కాంగ్రెస్ అంతానికి ఆరంభం మొదలైంది.. కాంగ్రెస్ అరాచకాలను ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ఎదుదుర్కొం టుందని కేటీఆర్ తెలిపారు. అయితే, రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తృతంగా పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతుందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. మోసానికి మారుపేరైన కాంగ్రెస్ నైజాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ఎలా విస్మరించిందో ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో నెలకున్న సమస్యలను ప్రజలకు తెలిసేలా బీఆర్ఎస్ ముందుకు సాగుతుందని కేటీ-ఆర్ వెల్లడించారు.

## సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

### రాజీవ్ యువ వికాసం స్కీమ్‌పై భట్టి





**భద్రాద్రి కొతగూడెం,మే13(ఆకాంక్ష):** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే.. సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రచారం జరగడంతో యువతలో ఆందోళన నెలకొంది. గ్రామ యువతకు సిబిల్ స్కోర్‌పై పెద్దగా అవగాహన ఉండదని.. స్కీమ్ గైడ్ లైన్స్‌లో ఈ అంశాన్ని చేర్చొద్దని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాజీవ్ యువ వికాసం స్కీముపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క క్లారిటీ-

మిగతాది 2 లో...

## పాలన అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోయడం కాదు

### కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గన్నీ బ్యాగుల కొరత

- ధాన్యం కేంద్రాల్లో కనీస సౌకర్యాలు మృగ్యం
- రైతుల ఆత్మహత్యలకు మీరే కారణం
- బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శలు



**హైదరాబాద్, మే13 (ఆకాంక్ష):** ప్రభుత్వాన్ని నడపడం అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోసినంత సులువు కాదని.. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టి సారించాలని.. రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్

మిగతాది 2 లో...



## కుటుంబ సమేతంగా సిఎంను కలిసిన సమాచార కమిషనర్లు



**హైదరాబాద్, మే13 (ఆకాంక్ష):** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సమాచార కమిషనర్లుగా నియమితులైన నలుగురు మర్యాదపూర్వకంగా కలిశారు. వీరంతా కుటుంబ సమేతంగా కలిసి సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్యరెడ్డి, దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్‌లు తమ కుటుంబాలతో సిఎంను కలవడం విశేషం. వారికి సిఎం అభినందనలు తెలిపారు.



## పదవీవరమణ చేసిన జస్టిస్ట్ సంజీవ్ ఖన్నా

### ఘనంగా వీడ్కోలు పలికిన బార్ అసోసియేషన్

- తదుపరి ఎలాంటి పదవులు చేపట్టబోనన్న ఖన్నా
- నేడు సుప్రీం చీఫ్ జస్టిస్‌గా గవాయ్ ప్రమాణం
- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము



**న్యూఢిల్లీ, మే13 (ఆకాంక్ష):** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీకాలం మంగళవారం తో ముగిసింది. సుప్రీంకోర్టులో చివరి రోజు బెంచ్ కార్యలాపాలు ముగిసిన తర్వాత ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో జస్టిస్ ఖన్నా మాట్లాడారు.

మిగతాది 2 లో...

## తెలంగాణ రాష్ట్రంలో చురుకుగా ధాన్యం కొనుగోళ్లు

### ఇప్పటి వరకు 61.45 శాతం యాసంగి ధాన్యం సేకరణ

# పాలన అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోయడం కాదు

చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రైతులను గాలికి వదిలేసి.. అందాల పోటీ-లు నిర్వహిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గన్నీ బ్యాగులను సమకూర్చడంలో ప్రభుత్వం వైఫలయ్యం చెందిందన్నారు. ధాన్యాన్ని లారీలకు ఎక్కించే హమాలీలను సమకూర్చడంలో విఫలమైందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో, గొప్పగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యమంటూ ధ్వజమెత్తన్నారు. గత అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మా ప్రభుత్వంలో తరుగు తీమయని చెప్పారని.. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో జెట్టి రాజు అనే రైతు క్వింటాల్‌కు పది కిలోలు తరుగు తీస్తున్నారని ఆత్మహత్య చేసుకున్నాన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సోమ, మంగళవారాల్లో రైతులు ఆందోళన చేపట్టారన్నారు. తాలు, తరుగు పేరుతో రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వేసిన తూకం కంటే మిల్లర్లు తక్కువ ధాన్యాన్ని చూపుతూ రైతులకు నష్టం కలిగిస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలించడానికి 3-4 రోజులు, మిల్లుల దగ్గర అన్‌లోడ్ చేయడానికి మరిన్ని రోజులు ఆలస్యం జరుగుతందని.. ఫలితంగా రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేనద వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ ట్రక్ షీట్ విధానం అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పినా ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. పండిన పంటను అమ్ముకోవడానికి రైతులు 10-10 రోజులు కొనుగోలు కేంద్రాల్లో వేచి చూడాల్సిన దుస్థితి ఎదురైందని.. ఈ ప్రభుత్వం మాటలు ఘనం చేతలు శూన్యం అంటూ విమర్శలు గుర్పించారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేకపోవడం వల్ల రోజుల తరబడి ఎండలో వేచి చూడడం వల్ల రైతులు పిట్టల్లా రాలిపోతున్నారన్నారు. మే 13న మహబూబాబాద్ జిల్లా పోచంపల్లిలో గగులోతు కిషన్ మృతి చెందారని, 15న జగిత్యాల జిల్లా కథలాపూర్‌లో జలపతి రెడ్డి చనిపోయారని తెలిపారు. ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు చెర్లపాలెంలో హనుమండ్ల ప్రేమలత మృతి, ఏప్రిల్ 22న నెల్లికుదురు మండలం మదనతుర్తిలో బిర్రు వెంకన్న, 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరులో చింతకింది హనుమయ్య మృతి చెందారన్నారు. ధాన్యపు రాశులే సాక్షంగా.. కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ప్రభుత్వపు హత్యలేనన్నారు. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే హత్యలేనని ఆరోపించారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అందాల పోటీల మీద పోలీస్ కమాండ్ కంట్రోల్, జూబ్లీహిల్స్ ప్యాలస్‌లో రివ్యూలు పెడుతున్నారని.. సెక్రటేరియట్ ముఖం కూడా ముఖ్యమంత్రి చూడడం లేదని విమర్శించారు. రైతు సమస్యలపై ఎందుకు ముఖ్యమంత్రి రివ్యూ పెట్టడం లేదని ప్రశ్నించారు. ఫ్రబవరి నెలలో కట్టాల్సిన రైతు బీమా ప్రీమియం కట్టకపోవడం వల్ల చనిపోయిన రైతులకు రైతు బీమా అందడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు వివిధ జిల్లాల్లో ధాన్యం కొనుగోలుపై రైతులు ఆందోళన చేస్తున్నారని తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా జటప్రోలులో అకాల వర్షానికి తడవడంతో రైతులు రాస్తారోకో చేశారని.. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలని డిమాండ్ చేశారని హరీశ్‌రావు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెల్ల గ్రామంలో సన్న వడ్ల కొనుగోలు లేకపోవడంతో రైతులు సిరిసిల్ల-సిద్దిపేట రహదారిపై ధర్నా చేశారని చెప్పారు. వనపర్తి పట్టణంలోని చిట్యాల మార్కెట్ యార్డు వద్ద వర్షాలకు వేలాది బస్తాల వరి, మొక్కజొన్న ధాన్యం తడిసిందని.. కాంటా జాప్యం, తరలింపు ఆలస్యాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టారన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఎర్వ చింతల్‌లో తూకంలో మోసాలపై పీఏసీఎస్ నిర్వాహకులను రైతులు ఘొరావ్ చేసి తక్షణ చర్యలకు డిమాండ్ చేశారని తెలిపారు. రైతులు ఎండకు ఎండి వానకు తడిచిపోతుంటే ఎందుకు ప్రభుత్వం మొద్దు నిద్రపోతున్నదని.. ప్యాలెస్‌లో అందాల పోటీ-లపై రివ్యూలా..ఝ మిమ్మల్ని నమ్మి ఓట్లు- వేసినా రైతులకు ఏమో మోసమా మండిపడ్డారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అయినా అమలు చేశారా? అంటూ నిలదీశారు. రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలకు రాహుల్ గాంధీ సాక్షియమన్నారు. రాహుల్ గాంధీ వరంగల్‌లో రైతులకు ఇచ్చిన హామీలపై ఏమని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమని ముఖ్యమంత్రి అడిగితే ఢిల్లీకి వెళ్తే చెప్పులు ఎత్తుకెళ్లే వారిలా చూస్తున్నారని.. ఎవ్వడు నమ్మి అప్పు ఇవ్వట్లేదు అంటు-న్నారన్నారు. చివరికి పాకిస్తాన్‌ని నమ్మి అప్పు ఇస్తున్నారు కానీ రేవంత్ రెడ్డిని నమ్మి అప్పు ఇవ్వడం లేదన్నారు. ప్రతిపక్షం మీద బురదజల్లబోయి నువ్వు తీసుకున్న గోతిలో నువ్వేపడ్డావు అంటూ మండిపడ్డారు. ప్రభుత్వాన్ని నడపడం అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోసినంత సులువు కాదని.. ఇప్పటి-కై-నా ముఖ్యమంత్రి పాలనపై దృష్టి సారించి, రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలని.. సీఎం అసెంబ్లీలో ఉపన్యాసాలు ఇచ్చుడు కాదని.. తరుగు, తాలు పేరు మీద ఐదు నుండి పది కిలోలు తరుగు తీస్తున్నారు కాబట్టి తరుగు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు.

# సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

ఇచ్చారు. సిబిల్ స్కోర్‌తో రాజీవ్ వికాసం స్కీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా, ఇతర సంస్థలు సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈ స్కీమ్‌కు సంబంధించి మండల స్థాయిలో ప్రాసెస్‌ను ప్రారంభమైందని.. జూన్ రెండవ తేదీ కల్లా లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తామన్నారు. నిరుద్యోగ యువత తలెత్తుకొని బతికెందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చామని చెప్పారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం లాంటి స్కీమ్ భారత దేశంలోనే ఎక్కడ లేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం స్కీమ్ ఒక వరం లాంటిదన్నారు. పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతిని, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని మండిపడ్డారు. గత పది సంవత్సరాలు తెలంగాణ యువత నిరాశ నిస్పృహల్లో బతికిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. మిగిలిన ఉద్యోగాల భర్తీకి కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించామని గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గంలోని తులారం ప్రాజెక్ట్, బయ్యారం పెద్ద చెరువు మరమ్మత్తులతో పాటు- ఇల్లందు ప్రాంతంలో సర్వే చేసి నివేదికను తయారుచేసి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో చురుకుగా ధాన్యం కొనుగోళ్లు



**హైదరాబాద్,మే13(ఆకాంక్ష):** తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల పక్రియ వేగంగా కొనసాగుతోందని ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 61.45 శాతం యాసంగి వడ్ల కొనుగోళ్లు పూర్తి అయినట్లు-పేర్కొనింది. మే 12వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 43.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది అన్నారు. ఇక, 2023- 24 సంవత్సరం ఇదే సమయానికి 29.88 లక్షల టన్నుల ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి.. 2022-23లో 19.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేపట్టినట్లు- చెప్పుకొచ్చారు. అయితే, గత ఏడాదితో పోలిస్తే యాసంగి సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎక్కువ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేసిందని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. 2023- 24లో 7,178 కేంద్రాలు ఏర్పాటు- చేయగా.. ఈసారి 8,245 కేంద్రాలు నెలకొల్పింది. ఈ ఏడాది యాసంగిలో రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 60.14 లక్షల ఎకరాల్లో వరి సాగైంది.. మొత్తం 1.29 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. మొత్తం 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలంగాణ ప్రభుత్వం అంచనా వేసింది.

# ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే

ధర్మసంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం.. మన విధానం. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాని నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం అని ప్రధాని ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మన భద్రతా బలగాలు ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాయి. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ మే 9, 10వ తేదీల్లో దాడులకు యత్నించింది. అయితే వాటిని మన సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. దాయాది టార్గెట్ చేయాలని యత్నించిన వాటిలో ఆదంపుర్ వైమానిక స్థావరం కూడా ఒకటి. ఈ ఉదయం నేను ఆదంపుర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లాను. అక్కడ మన పోరాటయోధులను కలిశాను. ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతిరూపంగా నిలిచేవారితో మాట్లాడటం ఒక ప్రత్యేక అనుభవం. మన దేశ రక్షణ కోసం బలగాలు చేసే ప్రతిచర్యకు ప్రజలందరూ ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటారని ఎక్స్ వేదికగా మోదీ రాసుకొచ్చారు. అలాగే




వారితో దిగిన చిత్రాలను షేర్ చేశారు. అక్కడికి వెళ్లి పాక్ చేసిన తప్పుడు సమాచారాన్ని తిప్పికొట్టారు. వాయుసేన సిబ్బందితో ముచ్చటించి భుజం తట్టారు. ఆపరేషన్ వివరాలను మోదీకి బలగాలు వివరించాయి. గంటన్నరకు పైగా ఆయన అక్కడే గడిపారు. ఆ సమయంలో ఆయన ధరించిన టోపీపై త్రిశూల్ చిత్రం కనిపించింది. ఆపరేషన్ సిందూర్ గురించి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మరుసటిరోజు మోదీ ఈ పర్యటన చేపట్టారు. నిన్న ప్రధాని మాట్లాడుతూ.. భారత్ ప్రళయభీకర దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందని వెల్లడించిన సంగతి తెలిసిందే. నవయుగ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత్ మట్టి కరిపించిందని, వారు సరిహద్దుల్లో యుద్ధానికి దిగితే మనం వాళ్ల గుండె పైనే కొట్టగలిగామన్నారు. ఆ దేశ ప్రవర్తనను పరిశీలిస్తామని, మున్ముందు ఏమాత్రం తేడా వచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు. పహల్గాంలో ఉగ్రవాదులు వికృత క్రూరత్వాన్ని ప్రదర్శించి.. కుటుంబ సభ్యుల ముందే అమాయక ప్రజలను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర సౌధాలను కుప్పకూల్చి 100 మందికి పైగా పేరుమోసిన ఉగ్రవాదులను అంతమొందించినట్లు- ప్రకటించారు. ఆ దేశంతో చర్చలంటూ జరిగితే ఉగ్రవాద నిర్మూలన, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై మాత్రమేనని స్పష్టంచేశారు. భారతదేశాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి ఎంతపెద్ద నిర్ణయం తీసుకోడాని-కై-నా వెనుకాడబోమని పాక్‌కు తేల్చిచెప్పారు. ప్రధాని మోదీ షేర్ చేసిన చిత్రాల్లో చెక్కు చెదరకుండా ఉన్న ఎస్-400 రక్షణ వ్యవస్థ కనిపించింది. ఆదంపుర్‌లోని ఎస్-400 స్థావరాన్ని ధ్వంసం చేశామని పాక్ ప్రచారం చేసింది. భారత్‌లోని కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్తు.. సైబర్ వ్యవస్థలపై దాడి చేసి ధ్వంసం చేశామని చెప్పింది. ఇదంతా హేయమైన దుష్ప్రచారం అని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఎయిర్‌బేస్‌కు వెళ్లి మోదీ దాయాది తప్పుడు ప్రచారానికి చెక్ పెట్టారు. అలాగే భద్రతాబలగాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఈ పర్యటన ద్వారా గట్టి సందేశం ఇచ్చారు.

# పదవీవరమణ చేసిన జస్టిస్ట్ సంజీవ్ ఖన్నా

తదుపరి ఎటువంటి అధికారిక పదవులను చేపట్టనని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థలోనే ఏదైనా చేయాలనుకుంటున్నానని చెప్పారు. మరోవైపు జస్టిస్ ఖన్నా పదవీ విరమణ నేపథ్యంలో సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా గతేడాది నవంబర్ 11 బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు దివంగత మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్.ఆర్.ఖన్నా సమీప బంధువు. 2005లో దిల్లీ హైకోర్టు అదనపు జడ్జీగా నియమితులైన జస్టిస్ ఖన్నా.. ఆ మరుసటి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా ఉన్నతి పొందారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, నవంబర్ 11న సీజేఐగా బాధ్యతలు చేపట్టారు. ఖన్నా పదవీవిరమణతో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ మే 14న బుధవారం బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ నూతన సీజేఐతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. సీనియారిటీ పరంగా తన తర్వాత స్థానంలో ఉన్న జస్టిస్ గవాయ్ పేరును.. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా గతంలోనే సిఫారసు చేయడంతో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 6 నెలలకుపైగా సీజేఐ పదవిలో కొనసాగనున్న జస్టిస్ గవాయ్.. నవంబరు 23న పదవీ విరమణ చేస్తారు. డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆరు నెలలు మాత్రమే సేవలందించారు. దీంతో ఆయన పదవీ కాలం ముగిసింది. ఈ క్రమంలో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ నేడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.జస్టిస్ సంజీవ్ ఖన్నా.. న్యూఢిల్లీలో 1960, మే 14న జన్మించారు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రాన్ని చదివారు. ఢిల్లీ హైకోర్టులో 2005లో అదనపు న్యాయమూర్తిగా నియమితుల య్యారు. 2006లో శాశ్వత జడ్జి అయ్యారు. 2019, జనవరి 18న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. సుప్రీంకోర్టు జడ్జిగా ఆయన పలు ప్రముఖ తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌ల వినియోగాన్ని ఆయన సమర్థిస్తూ.. అవి పూర్తి భద్రమైనవని, దాని వల్ల బోగస్ ఓట్లు, బూత్‌ల రిగ్గింగ్‌ను అరికట్టవచ్చునని పేర్కొన్నారు. అలాగే ఎలక్టోరల్ బాండ్లపై సంచలన తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో ఖన్నా కూడా ఉన్నారు. 370 అధికరణ రద్దును సమర్థిస్తూ తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో కూడా ఆయన సభ్యుడే. కాగా తదుపరి సీజేఐగా జస్టిస్ గవాయ్ పేరును సీజేఐ ఖన్నా ఏప్రిల్ 16న కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. 2019 మే 24న సుప్రీంకోర్టుకు పదోన్నతిపై వచ్చిన జస్టిస్ గవాయ్ సీజేఐగా ఆరు నెలలకుపైగా కొనసాగుతారు. 2025 నవంబర్ 23న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న రెండో దళిత న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ కావడం విశేషం. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. 1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించిన జస్టిస్ గవాయ్.. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు. 2003 నవంబర్ 14న బాంబే హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2005 నవంబర్ 12న అదే హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనేక చరిత్రాత్మక తీర్పులను వెలువరించిన సుప్రీంకోర్టుకు చెందిన పలు రాజ్యాంగ ధర్మాసనాలలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. పూర్వ జమ్మూ కశ్మీరు రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణను రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ఏకగ్రీవంగా సమర్థించిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. రాజకీయ పార్టీలకు నిధులను సమకూర్చే ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ సభ్యుడిగా ఉన్నారు. రూ. 1000, రూ. 500 నోట్లను రద్దు చేస్తూ కేంద్రం 2016లో తీసుకున్న నిర్ణయాన్ని 4:1 మెజారిటీతో ఆమోదించిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ పాత్ర ఉంది. ఎస్సీల వర్గీకరణ చేపట్టేందుకు రాష్ట్రాలకు అధికారాలను అందచేస్తూ 6:1 మెజారిటీతో తీర్పును వెలువరించిన ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ ఉన్నారు. జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఓ ముఖ్యమైన తీర్పును వెలువరిస్తూ 15 రోజుల ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఏ ఆస్తినీ కూల్చరాదని ఆదేశిస్తూ దేశవ్యాప్తంగా మార్గదర్శకాలు జారీచేసింది. అడవులు, వన్యప్రాణులు, చెట్ల పరిరక్షణకు సంబంధించిన అంశాలను విచారించే ధర్మాసనాలకు ఆయన సారథ్యం వహిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన సెంట్రల్ వర్సిటీ భూములకు సంబంధించి కూడా ఆయన తీర్పును వెలువరించారు.

# ఈ ఏడాది రూ.1,34,208 కోట్ల ఆదాయం లక్ష్యం

## 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం




**అమరావతి, మే13 (ఆకాంక్ష):** అక్షర క్రమంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో సైతం ఆ స్థానంలో నిలిపేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులోభాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. అలాగే దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఇంతకాలం ఉన్న రాష్ట్రానికి రాజధాని అమరావతి నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అదే విధంగా రాష్ట్రంలో ఆదాయం పెరుగుదల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు.. ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టారు. లోతైన అధ్యయనంతోనే రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల కనిపిస్తోందని స్పష్టం చేశారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఉన్నతాధికారులతో ఆదాయార్జన శాఖలపై సీఎం చంద్రబాబు నాయుడు సమావేశమై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది రూ.1,34,208 కోట్ల ఆదాయం లక్ష్యమని తెలిపారు. 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇక సాంకేతికత వినియోగం ద్వారా పన్ను ఎగవేతలకు చెక్ పెట్టవచ్చునని చెప్పారు. అంతర్జాతీయంగా ఎర్ర చందనం విక్రయాలకు కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పట్టుకున్న దుంగలను అమ్మడం ద్వారా ఆదాయాం సమకూర్చేందుకు ఆలోచన చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల అక్రమ మద్యాన్ని రాష్ట్రంలో నిరోధించాలన్నారు. అందుకు తగినట్లుగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బంగారం కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉందని.. కానీ పన్ను ఆదాయం మాత్రం ఆ స్థాయిలో లేదని ఆయన పెదవి విరిచారు. ఈ విషయంపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. కర్ణాటక, తమిళనాడులలో ఆర్టీసీ ఆదాయం పెరుగుతున్నా.. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఆశించిన స్థాయిలో ఎందుకు పెరగడం లేదని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లేని లోటు మన రాష్ట్రం పూడ్చుకోవాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు.

# ఐటి,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు

## ఐటీ హబ్‌గా విశాఖను తీర్చిదిద్దాలన్న లక్ష్యం

## ఉన్నతాధికారులతో సమీక్షలో లోకేశ్ వెల్లడి



**అమరావతి, మే13 (ఆకాంక్ష):** రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెద్ద కంపెనీలకు అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేసేందుకు ప్రతి కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల ఉన్నతాధికారులతో లోకేశ్ సమీక్షించారు. వేగవంతంగా యూనిట్ల స్థాపనకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఐటి,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మే నెలాఖరుకు మన మిత్రా ద్వారా 400 సేవలు అందుబాటు-లో ఉంటాయన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల యాప్‌లు, జీవోలు సింగిల్ ఫ్లాట్ ఫాం మీదకు తీసుకురావాలని ఉన్నతాధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు.విశాఖ నగరాన్ని అత్యాధునిక సాంకేతికతల కేంద్రంగా, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రణాళికలు రూపొందించాలని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూనిట్ల స్థాపనకు ఆసక్తిచూపుతున్న కంపెనీల పెట్టుబడులు, ఉద్యోగాలపై మంత్రి సమీక్షించారు. ఇప్పటి వరకు 91 ఐటీ-, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రూ.91,839 కోట్ల పెట్టు-బడులు, 1,41,407 ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయన్నారు. వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా కంపెనీలు ఏర్పాటు- చేసేలా సంబంధిత పరిశ్రమల ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలన్నారు. ఐటీ-, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# జోరుగా కొనసాగుతున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

## మొయినాబాద్ మండల వ్యవసాయ అధికారిణి అనురాధ



**ఆకాంక్ష, మే 13 (చేవెళ్ల- ప్రతినిధి):** వ్యవసాయంలో రైతులకు బాగా పంటలు పండించి మంచి దిగుబడి పొంది వ్యవసాయంలో రాణించాలని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5వ తేదీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం జోరుగా కొనసాగుతుందని మొయినాబాద్ మండల వ్యవసాయ అధికారిణి అనురాధ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని తోల్ కట్ట గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం వ్యవసాయ అధికారిణి అనురాధ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం తరపున వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. ప్రగతి కుమారి ( అగ్రనామిస్ట్), డా. రవీందర్ ( మృత్తిక శాస్త్రవేత్త) మరియు ఎస్ఆర్ఎఫ్ వినయ్ , పిహెచ్ డి వ్యవసాయ విద్యార్థి నలబోలు వందనలు హాజరై రైతులతో సంభాషించి, రైతు సమస్యలు తెలుసుకుని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు తెలుసుకొని వాటికి అనుగుణంగా పంట మార్పిడి, భూసార పరీక్షలు, ఎరువుల వాడకం, నీటి ఆధా చేయు పద్ధతుల వంటి అంశాల పైన శాస్త్రవేత్తలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కుమార్, మాజీ సర్పంచ్ బొలిగిద్ద సత్యనారాయణ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అనుమతులేని పాఠశాలల్లో అడ్మిషన్లు నిలిపివేయాలి

## పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్




**ఆకాంక్ష, మే 13 (చేవెళ్ల- ప్రతినిధి):** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అనుమతులేని పాఠశాలల్లో అడ్మిషన్లు నిలిపివేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్ యు) చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. తల్లిదండ్రులు దయచేసి మీ పిల్లలని అడ్మిషన్ చేయించేటప్పుడు తెలిసిన వారిని సంప్రదించాలని సూచించారు. సీబీఎస్ఈ లేని పాఠశాలల్లో కూడా విద్యార్థులను అడ్మిషన్ చేయకండని ఆయన తెలిపారు. చేవెళ్ల లో సీబీఎస్ఈ సిలబస్ కి ప్రభుత్వం ఏ పాఠశాల కి అనుమతి ఇవ్వలేదని కనుక ఈ పాఠశాలల్లో విద్యార్థులను అడ్మిషన్ చేయకండని తెలిపారు. చేవెళ్ల లో సీబీఎస్ఈ సిలబస్ ఏ పాఠశాలలో అనుమతి లేదు కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు మీ పిల్లలని అడ్మిషన్ చేసే ముందు ఆలోచించాలని, మోసపోవద్దని తెలిపారు. పుస్తకాలు, బ్యాగులు, యూనిఫార్మ్, షూస్, గైడ్స్, అసైన్మెంట్, రకరకాల ఫీజుల పేరుతో విద్యారంగంలో ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నరని ఆయన తీవ్రంగా విమర్శించారు. విద్యారంగాన్ని వ్యాపార కేంద్రంగా మార్చిన శ్రీ చైతన్య, నారాయణ , పాఠశాలల్లో మీ విద్యార్థులను అడ్మిషన్ చేసి తర్వాత బాధపడొద్దని తెలిపారు. ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలోని చాలావరకు ప్రైవేట్, మరియు సీబీఎస్ఈ సిలబస్ లేని పాఠశాలల పైన చర్యలు తీసుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం ఉంది కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడిని అరికట్టేందుకు, విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలల్లో అడ్మిషన్ చేయవద్దని ఆయన విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేశారు.

# రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం



**ఆకాంక్ష, మే 13 (చేవెళ్ల- ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన పలు సంక్షేమ పథకాలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తారని రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, షాద్ నగర్ నియోజకవర్గం ఇన్చార్జి బసగళ్ల దయానంద్ గౌడ్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల్ రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆయన గత 15 సంవత్సరాలుగా యువజన కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగాను, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీకి సేవలందించినందుకు గాను గత వారం రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ గుర్తించి షాద్ నగర్ నియోజకవర్గానికి ఇన్చార్జిగా నియమించింది. ఈ సందర్భంగా ఆయన పద్మ క్రాంతి ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాయంలోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలను, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.

# జానపదాలు జగతికి జీవనాడులు




**ఆకాంక్ష, మే 13(యాచారం):** తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రజా కళా వేదిక మరియు డైరెక్టర్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ మరియు కల్చర్ అఫైర్స్ వారి ఆధ్వర్యంలో జరిగిన మన పల్లె జానపదం జాతర కార్యక్రమంలో యాచారం మండలం తాడిపత్రి గ్రామానికి చెందిన ఫోక్ సింగర్ దార వెంకటమ్మ కు జానపద పురస్కారం లభించింది. షీల్డ్, ప్రశంస పత్రం అందజేస్తూ సన్మానం చేశారు .రెండు తెలుగు రాష్ట్రాల నుండి హాజరైన 300 మంది జానపద కళాకారులకు పాటకు పట్టాభిషేకం చేసి సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా డాక్టర్ మురలీధర్ హరి సర్వోత్తమ నాయుడు ప్రముఖ కవి ప్రిన్సిపాల్ డాక్టర్ సి. నారాయణస్వామి సినీ గీతా రచయిత కవి సురేంద్ర లు పాల్గొన్నారు. ప్రజా కళా వేదిక అధ్యక్షుడు అరవ జయ పాల్ మాట్లాడుతూ.... జానపదాలు జనజీవన జగతికి జీవ నాడులు అని తెలిపారు. ఈ సందర్భంగా తాడిపర్తి గ్రామం ఫోక్ సింగర్ దార వెంకటమ్మ కు పురస్కారం లభించడం పట్ల గ్రామ ప్రజలు ,బంధుమిత్రులు అభినందనలు తెలిపారు

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## మద్యం సేవించి వాహనం నరికితే వాహనం సీజ్, జైలు శిక్ష

### ఆర్.జి.ఐ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి.ప్రమోద్ కుమార్



**ఆకాంక్ష,మే 12 (రాజేంద్రనగర్ ప్రతినిధి):** వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్(ఆర్ జిఐ) ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి.ప్రమోద్ కుమార్ వాహనదాలను హెచ్చరించారు. నెల రోజుల క్రితం ఇక్కడి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన బి ప్రమోద్ కుమార్ పద్మా క్రాంతి ప్రతినిధితో మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యల తలెత్తకుండా రోడ్డు ప్రమాదాలు నివారణకై వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచిస్తున్నారు. శంషాబాద్ నుంచి ఆర్ జి ఐ వరకు వెళ్లే వాహనదారులకు అన్ని మార్గాల్లో ఉన్న ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జిలు ఎంతగానో దోహదపడుతున్నాయని ట్రాఫిక్ కు ఎలాంటి సమస్యలు లేకుండా వీఐపీ మూమెంట్ సాఫీగా సాగుతుందన్నారు. ఎన్ హెచ్ 44 బెంగళూరు హైవే రోడ్డు విస్తరణ పనులు జరుగటం,ఆదివారం జహాంగీర్ ఫీర్ దర్గాకు ఎక్కువ మొత్తంలో వాహనాలు వెళ్లడంతో తొండుపల్లి నుంచి పాలమాకుల వరకు అప్పుడప్పుడు ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందన్నారు. ఈ ట్రాఫిక్ సమస్య తలెత్తితే వెంటనే ఇద్దరు ఎస్ఐలు, సిబ్బంది తగు చర్యలు తీసుకొని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూస్తున్నారన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపరాదని, సిగ్నల్ జంప్ చేయరాదని, రాంగ్ రూట్లో వాహనాన్ని నడప రాదని, హెల్మెట్ ధరించాలని, రోడ్డుకిరువైపులా ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్కు చేయరాదని ఆయన వాహనదారులకు సూచించారు. వ్యాపారస్తులు తమ దుకాణాల ముందు వాహనాలు నిలపకుండా చూసుకోవాలని ఆయన వ్యాపారులను ఆదేశించారు. తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, ఒకవేళ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానా విధిస్తామని తల్లిదండ్రులను ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా వాహనం నడుపుతూ మైనర్ పట్టుబడితే 25 సంవత్సరాల వరకు డ్రైవింగ్ లైసెన్సు పొందకుండా ఆంక్షలు విధిస్తారని ఆయన హెచ్చరించారు. వాహన దారులు అతివేగంతో వాహనాన్ని నడుపుతూ పట్టుపడితే 1000 నుంచి రూపాయల భారీ జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే వాహనాన్ని సీజ్ చేయటంతో పాటు జైలు శిక్ష పడుతుందన్నారు. త్రిబుల్ రైడింగ్ తో పట్టుబడిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, రోడ్డు ప్రమాదాలు నివారణకు వాహనదారులు తమకు సహకరించాలని బి.ప్రమోద్ కుమార్ తెలియజేశారు.






# గ్రామ స్థాయిలో సంపద సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**ఆకాంక్ష మే 13, ( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):** సంగారెడ్డి నియోజక వర్గ పర్యటనలో భాగంగా నియోజకవర్గం లోని రహదారుల అభివృద్ధి పనులకు రూ.90 కోట్లతో రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. సంగారెడ్డి పట్టణంలోని ఐబి నుండి ఎన్ హెచ్ 65 రోడ్డు, ఐబీ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ప్రారంభం చేశారు. పోతిరెడ్డిపల్లి (ఎన్ హెచ్ 65 ) రోడ్డు నుంచి భూలక్ష్మమ్మ, కలివేముల రోడ్డు, సదాశివపేట మండలం ఆత్మకూరు నుండి సింగూరు వరకు, కొండాపూర్ మండలంలోని మారేపల్లి నుచి సీతారాం కుంటకు గల వివిధ బీటీ రోడ్డు నిర్మాణాలకు ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీ ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ 15 గ్రామాల్లో రోడ్ల అనుసంధానంతో గ్రామస్థాయిలో సంపదను సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బలమైన రవాణా వ్యవస్థ అవసరం అని ఇందులో భాగంగా గ్రామాల మధ్య రోడ్లను అనుసంధానించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. గ్రామాల మధ్య రోడ్ల నిర్మాణం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్‌కు చేరువ అవడం, చిన్న పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడటం, యువతకు ఉపాధి అవకాశాలు కలగడం వంటి పలు మార్గాల్లో సంపద సృష్టి జరుగుతుందనీ పేర్కొన్నారు. రహదారులు పూర్తయితే గ్రామాల మధ్య రవాణా వేగ వంతమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... గ్రామాల మధ్య సరైన రవాణా మౌలిక సదుపాయాలు ఉంటే గ్రామీణ ప్రజల జీవనోపాధిలో గణనీయమైన మార్పు వస్తుందనీ పేర్కొన్నారు. టి జి ఐ ఐ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గం ఆదర్శంగా తయారు చేస్తామన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని, త్వరితగతిన ఈ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, సి డి సి రాంరెడ్డి, ఆర్డిఓ రవీందర్ రెడ్డి, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తీరుమారని నారాయణపేట జిల్లా వైద్యాధికారులు?



**ఆకాంక్ష, మే 13, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్** నారాయణపేట జిల్లా వైద్యాధికారుల తీరు పట్ల కోటకొండ గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సరే మారుమూల ప్రాంతం కోటకొండలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సిబ్బంది అందరినీ డిప్యూటేషన్ పేర్లతో డిఎంహెచ్ఓ జిల్లా కార్యాలయంనీకి తీసుకెళ్లి పెట్టడం పట్ల గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతానికి అధికారులు ఇబ్బంది రావాలంటే భయపడే పరిస్థితులు ఉన్న పరిస్థితుల్లో ఉన్న సిబ్బందిని తీసుకెళ్లి డి ఎంహెచ్ ఓ కార్యాలయంలో పెట్టడంతో ఎమర్జెన్సీ వైద్యం కోసం ఇక్కడ వస్తే సిబ్బంది కనీస సౌకర్యాలు లేవు ఇక్కడ మెడికల్ ఆఫీసర్ కూడా డిప్యూటేషన్ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. చివరికి ఇక్కడ ఉండాల్సిన అటెండర్ కూడా డిప్యూటేషన్ మీద నారాయణపేట డిఎంహెచ్ కార్యాలయంలో ఉండటంతో ఇక్కడ అపశుభ్రంగా మారడంతో వైద్యం కోసం వస్తున్న ప్రజలు అనారోగ్యాలు గురవుతున్నారు. కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంటే జిల్లా డిఎంహెచ్ఓ జిల్లా అధికారులకు ఎందుకు అంతా నిర్లక్ష్యం? ఎందుకు అంత ఈవక్ష చూపుతున్నారని అన్నారు. ఇక్కడ ఉండాల్సిన సిబ్బందిని పూర్తిగా డిప్యూటేషన్ పేర్లతో తీసుకెళ్లి ఎక్కడో పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ ఉన్న ఆ నలుగురు సిబ్బంది కూడా కాంట్రాక్ట్ బేసిగ్గా కొనసాగుతున్నారు. ప్రజలకు వైద్యం అందించాల్సిన వైద్యాధికారులు ఇక్కడి సిబ్బంది నీ తీసుకెళ్లి అక్కడ డిఎం హెచ్ ఓలో పెట్టడం ఏంటో అని ప్రశ్నిస్తున్నారు. దాదాపుగా 10 సబ్ సెంటర్లు గల ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పూర్తి స్థాయిలో సిబ్బంది లేకపోతే ప్రజలకు వైద్యం ఏ విధంగా అందిస్తారో జిల్లా వైద్యాధికారులే చెప్పాలని నిలదీస్తున్నారు. ఇప్పటికే అనేక రకాలుగా ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలు ప్రజా ప్రతినిధులు యువకులు అనేక రకాలుగా కలెక్టర్ ని డిఎంహెచ్ఓ కార్యాలయంలో డిఎంహెచ్ అధికారులను కలిసిన కూడా తీరు మారకుండా ఉన్న సిబ్బందిని డిప్యూటీషన్ పేరు మీద తీసుకెళ్లడంతో ఎందుకు కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మీద ఎందుకు చిన్న చూపు అని ప్రశ్నిస్తున్నారు. పూర్తిస్థాయిలో వైద్యం అందించాల్సిన అధికారులే ఇలా ప్రజలకు వైద్యాన్ని దూరం చేసే పరిస్థితి ఏంటో వైద్యాధికారులే చెప్పాలి. ముగ్గురు హెల్త్ అసిస్టెంట్లు డిఎంహెచ్ ఆఫీస్ లో కొనసాగిస్తున్నారు జీతాలు మాత్రం ఇక్కడి నుంచి తీసుకుంటున్నారు. ఇద్దరు ఏఎన్ఎం లను డిప్యూటేషన్ మీద మరికల్ కు పంపించారు. ఒక ఏఎన్ఎం ను పి పి యూనిట్ నారాయణపేట తీసుకెళ్లారు. ఇక్కడ ఓపి కనీసం 100 నుంచి 170 దాకా ఓపి ఉంటుంది ముగ్గురు స్టాఫ్ నర్సులు ఉండాల్సిన చోట కేవలం ఒక స్టాఫ్ నర్స్ ఉంది. ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్ టెక్నిషన్స్ ఎంపీహెూ ఫస్ట్ ఖాళీగా ఉంది. ఇద్దరు లేడీస్ సూపర్వైజర్ ఉండాల్సిన చోట ఒక్కరే ఉన్నారు ఉండాల్సిన చోట ఒక్కరే ఉన్నారు. క్యాంపులు పడితే ఆ ఒక్కరు కూడా బయటికి వెళ్లాల్సి ఉంటుంది చివరికి ఇక్కడి అటెండర్ ని కూడా డిప్యూటేషన్ మీద డి ఎం హెచ్ ఓ కార్యాలయానికి తీసుకెళ్లాల్సిన దుస్థితిలో నారాయణపేట జిల్లా వైద్యాధికారులు ఉన్నారు అంటే ఎంత నిర్లక్ష్యమో స్పష్టంగా కనబడుతుంది . డెలివరీలు ఇక్కడ చేయాలంటే పూర్తిస్థాయిలో సిబ్బంది ఉండాలి కానీ ఉన్న సిబ్బందితోనే సాధ్యం కాదు ఉన్న వారి మీద పని భారం ఎక్కువై వారు కూడా లీవులు పెట్టుకోకుండా పనిచేసుకునే పరిస్థితి కొనసాగుతుంది కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో. ఒకవేళ ఎవరైనా పొరపాటున లీవ్ పెడితే కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిస్థితి ఏంటి? తాజా మాజీ సర్పంచ్ జయలక్ష్మి కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నారాయణపేట జిల్లా వైద్యాధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే స్పందించి కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనికి రెగ్యులర్ డాక్టర్లు ను అలాగే పూర్తిస్థాయి వైద్య సిబ్బంది నీ నియమించాలని డిమాండ్ చేస్తున్నారు లేకపోతే ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని జిల్లా వైద్యాధికారులకు కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నారు



# మామూళ్ల మత్తులో...ఎక్సైజ్ అధికారులు..

- మిడ్జిల్ మండలంలో అధికంగా బెల్టు షాపులు.
- పల్లెల్లో జోరుగా పుట్టగొడుగుల్లా బెల్టు దందా..
- నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు.
- పేరుకే కిరాణా షాపు అమ్మేది అంతా మధ్యమే...!
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు.




**ఆకాంక్ష, మే 13, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :** పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. మిడ్జిల్ మండలంలోని గ్రామాలలో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధిపాలవుతున్నాయి. పల్లెల్లో బహిరంగంగానే బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. అనుమతులు పొందిన వైన్స్ షాపుల నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిళ్లు బెల్ట్ దుకాణాలకు తరలుతున్నట్లు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ అనుసంధానాల్లోనూ బెల్ట్ దుకాణాల నిర్వహణకు ప్రోత్సాహం ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో బెల్ట్ షాపులు కొనసాగుతూ ప్రజలు మత్తులో చిత్తవుతున్నా.. నిరోధించాల్సిన సంబంధితశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. కానీ అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోంది. ఒక్కో గ్రామంలో రెండు నుంచి నాలుగు వరకు బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి. బెల్టు షాపుల్లో మద్యం బాటిళ్లను ఎమ్మార్పీ కంటే రూ.30 నుంచి రూ.20వరకు అధికంగా విక్రయిస్తున్నారు. మిడ్జిల్ మండలంలోని కోణంపేట పరిసర గ్రామాల్లో బెల్టు షాపులు అధికంగా ఉన్నాయని పలువురు వాపోతున్నారు. ఉన్న గ్రామాల్లోనే బెల్ట్ షాపులు అందుబాటులో ఉండటంతో ఎక్కువ ధర అయినా అక్కడే కొనుగోలు చేసి మద్యం ప్రియుల జేబులు గుల్ల చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

### పేరుకే కిరాణ.. అమ్మేది మద్యమే..!

అనేక మంది పేరుకు కిరాణా దుకాణాలలో అంతర్గతంగా మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిజుల్లో పెట్టుకొని మరీ విక్రయిస్తున్నారు. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.




# గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం



**వికారాబాద్, మే 13,(ఆకాంక్ష):** గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కోసం పెద్ద మొత్తంలో రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ మంగళవారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా మోమిన్ పేట మండలంలో 10 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రాళ్ళ గుడుపల్లి నుండి గుట్టమిది తాండా వరకు 2.40 కోట్లతో విలువ గల గిరిజన అభివృద్ధి ప్రత్యేక నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు, ఉపాధి హామీ పథకం కింద రాళ్ళగుడుపల్లిలో 15 లక్షల వ్యయంతో, లచ్చ నాయక్ తాండాలో 20 లక్షల సీసీ రోడ్డు, మోమిన్ పేట్ లో 1.05 కోట్లతో సీసీ రోడ్డులను స్పీకర్ ప్రారంభించారు. మోమిన్ పేట్ లో ఇందిరమ్మ ఇల్లు నమూనా నిర్మాణానికి భూమి పూజ, బిక్కరెడ్డి గూడెంకు 3 కోట్ల వ్యయంతో చేపట్టే బీటీ రోడ్డు, మల్లారెడ్డి గూడెం మొండి కట్ట వాడుక చెరువుకు 16.85 లక్షల వ్యయంతో చేపట్టే మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు. వేల్చాల్ లో 55 లక్షలు, దుర్గం చెరువులో 50 లక్షలు, మొరంగపల్లి లో 45 లక్షలు ఇజ్రా చిట్టెంపల్లి లో 30 లక్షలు, కేసారం లో 30 లక్షలు, ఎన్కేపల్లి లో 45 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లకు స్పీకర్ ప్రారంభోత్సవాలు చేశారు. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కృషి చేయాలని సూచించారు. ఇందిరమ్మ నమూనా భవనాన్ని అతి తొందరలో పూర్తి చేయాలని సంబంధిత డీఈని స్పీకర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు. వెల్చాల్ గ్రామంలో రేషన్ కార్డులు, సన్న బియ్యం సరఫరా పై మహిళలతో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని, దీని ద్వారా యువత ఉపాధి కల్పించుకొని ఆర్థికంగా ఎదగాలని స్పీకర్ సూచించారు. స్పీకర్ పర్యటనలో భాగంగా పంచాయతీరాజ్ శాఖ ఇఇ ఉమేష్, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీఓ విజయ లక్ష్మి, హౌసింగ్ డీఈ,ఇఇ సయ్యద్ సాజిద్, శిరాజుద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, స్థానిక నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రత్నపూర్ ప్రజలకు ఉద్యోగ భద్రతను కల్పిస్తాం...

- భూమి కోల్పోయిన ప్రతి రైతు కుటుంబానికి నష్టపరిహారం ఇప్పిస్తాం...
- ప్రభుత్వం తలపెట్టిన ఇండస్ట్రియల్ కారిడార్ ను ఏర్పాటు చేయాలి...
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు...



**రామగిరి. పెద్దపల్లి జిల్లా (ఆకాంక్ష న్యూస్) :** రత్నాపూర్ ప్రజలకు ఇండస్ట్రియల్ కారిడార్ ను ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రతను కల్పిస్తామని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఇండస్ట్రియల్ కారిడార్ ను ఏర్పాటు చేయడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదని ఈ ప్రాంతంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయడం వల్ల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని రత్నాపూర్ గ్రామానికి చెందిన రైతులు హైదరాబాదులోని సచివాలయంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా భూమి కోల్పోయిన ప్రతి రైతు కుటుంబానికి పూర్తిస్థాయి నష్టపరిహారం అందించడంతోపాటు రత్నాపూర్ గ్రామ ప్రజలకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే రాబోయే రోజుల్లో వస్త్ర పరిశ్రమను ఏర్పాటు చేయడానికి మహిళలకు కుట్టు మిషన్ సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చి ఆర్థిక స్వేచ్ఛను కల్పించడానికి ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి తెలిపారు. దీంతోపాటు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు స్వచ్ఛందంగా తమ భూమిని అభివృద్ధి కోసం ఇవ్వడానికి ముందుకు వచ్చిన రైతులను మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు.

## దివ్యాంగ మహిళా దారుణ హత్య...

**మెదక్ జిల్లా (ఆకాంక్ష న్యూస్) :** దివ్యంగా మహిళను అతికిరాతకంగా బండరాయితో కోట్టి హత్య చేసిన సంఘటన మెదక్ జిల్లా రామయంపేట మండలం తోనిగండ్ల గ్రామ శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... గుర్తుతెలియని వ్యక్తులు దివ్యాంగ మహిళ తలపై బండ రైతు మోది మృతదేహాన్ని గ్రామ శివారులో పడేశారు. స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, మౌలిక సదుపాయాల ఏర్పాటు..



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, చక్కటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారని, ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేసేందుకు తగు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, అదేవిధంగా డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని సిఎస్ పేర్కొన్నారు. విద్యార్థులు వారికి కావాల్సిన సబ్బులు, కాస్మోటిక్ వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి మహిళా సంఘాలు నిర్వహిస్తున్న మొబైల్ విక్రయకేంద్రాలతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు.రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడ నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పేట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సరుకుల క్వాలిటీ విషయంలో రాజీపడొద్దని సిఎం ఆదేశించారని, ఆ మేరకు అధికారులు తగు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సిఎస్ సూచించారు. ఈ సమావేశంలో ఎస్ సి డెవలప్ మెంట్ ముఖ్యకార్యదర్శి ఎన్ శ్రీధర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ ఎ. వర్షిణి, సెర్ఫ్ సిఇఒ దివ్య, బిసి వెల్ఫేర్ సెక్రెటరీ ఇ.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను విజయవంతం చేయండి!




**ఆకాంక్ష, మే 13(ఇబ్రహీంపట్నం ప్రతినిధి)** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం సమ్మె వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సి ఐ టి యు మండల కన్వీనర్ పోచ మోని కృష్ణ మాట్లాడుతూ.... ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికుల చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడు తీసుకొస్తుందని అన్నారు.కార్మికులు కర్షకులు ఉద్యమాలు చేసి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించు కుంటే ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం దానికి విరుద్ధంగా చట్టాలు తీసుకొచ్చి కార్మికునికి 12 గంటలు యజమానులకు అనుకూలంగా చట్టాలను తీసుకొస్తున్నారని అన్నారు. కనీస వేతనం 26000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పిస్తే పాలక ప్రభుత్వాలు దానిని అమలు చేయడం లేదని విమర్శించారు.కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ నెల 20 న దేశవ్యాప్తంగా సమ్మె ప్రకటించడం జరిగింది. ఈ సమ్మెలో మండలం లోని గ్రామ పంచాయతీ, అంగన్వాడి , ఆశ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులతో పాటు ఇతర రంగాల కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు జగన్,ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు అమృత, సంతోష,పారిజాత,ప్రియాంక,స్వరూప,అంగన్వాడి టీచర్లు ఐలమ్మ,సుశీల,కుమారస్వామి, గ్రామ పంచాయతీ కార్మికులు మహేష్ , బీరప్ప, రాములమ్మ, రజిత,నవనీత,సంతోష,అలివేలు,అమృత,జ్యోతి,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఆకాంక్ష మే 13,(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం మండలం ఎలిమి నేడు గ్రామంలో మంగళ వారం శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రజలు చల్లగా ఉండాలని ఈ సంవత్సరం వర్షాలు బాగా పాడి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ ఏదుల పాండు రంగారెడ్డి , మాజీ జెడ్పిటిసి భూపతి గాళ్ల మైపాల్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, మంకాల శేఖర్ రెడ్డి , నాయకులు జడల రవీందర్ రెడ్డి , రమేష్ , మంచి రెడ్డి వెంకట్ రెడ్డి,పట్నం బీరప్ప, పసల గోపాల్,పిట్టల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫాతిమా మాత ఆలయ వార్షికోత్సవం

- చర్చ్ ఫాదర్ సైమాన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిషప్ ఆంటోనీ ప్రిన్స్,కౌన్సిల్ మెంబర్ దిలీప్ రెడ్డి



**కొత్తూరు, మే 13 ( ఆకాంక్ష ప్రతినిధి ):** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఫాతిమాపూర్ లో చర్చ్ ఫాదర్ సైమాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఫాతిమా మాత ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిషప్ ఆంటోనీ ప్రిన్స్,కౌన్సిల్ మెంబర్ దిలీప్ రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మే 13వ తేదీన ప్రతి సంవత్సరం ఫాతిమా మాత మహోత్సవం జరుపుకుంటారు.ఈ రోజున, ఫాతిమా మాత తన దర్శనాల ద్వారా అందించిన సందేశాన్ని గుర్తు చేసుకుంటూ,భక్తితో ఈ మహోత్సవాన్ని జరుపుకుంటారు.ఈ మహోత్సవం క్రీస్తు మతస్తులకు చాలా ముఖ్యమైనది.ఈ కార్యక్రమంలో మర్రెడ్డి,జైపాల్ రెడ్డి,వినయ్ రెడ్డి,చార్లెస్ రెడ్డి, జోసఫ్ రెడ్డి,లౌర్దు రెడ్డి, యాగారెడ్డి,బాల్రెడ్డి,బాల శివ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,ఇన్న రెడ్డి,పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాల్ సంత లో పర్యటించిన పంచాయతీ అధికారులు



**ఆకాంక్ష, మే 13(యాచారం):** మూడు జిల్లాల కూడలి సంగమమైన మాల్ సంతలో నిర్వాహకులను వసతుల్ని కల్పించాలని అధికారులు సూచించారు. మంగళవారం డిప్యూటీ కమిషనర్లు రవీందర్ వెస్లీ, డిపిఓ సురేష్ మోహన్, డిఎల్పిఓ సాధన, ఇన్చార్జి ఎంపీడీఓ శైలజ పశువుల సంతను ఆకస్మిక తనిఖీ చేసి అక్కడి వసతుల్ని సంతకు వచ్చే రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మంగళవారం సంత జరుగుతున్న క్రమంలో అనేకమంది రైతులు మూగజీవాల క్రయవిక్రయాల కోసం సంతకు వస్తుంటారని, సంతలో నిబంధనల మేరకు వసతుల్ని కల్పించాలని అన్నారు. సంతకు వచ్చే వారికోసం మంచినీళ్ళ వసతితో పాటు మూగజీవాలకు నీడనిచ్చేలా టెంటు సౌకర్యం కల్పించాలన్నారు. లేని క్రమంలో చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మాల్ గ్రామపంచాయతీలో పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. పల్లె ప్రకృతి వనంలో మొక్కలు ఏపుగా పెరిగేలా వాటి సంరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు.

## బోడుప్పల్ ఆంజనేయ నగర్లో శరవేగంగా సిసి రోడ్డు పనులు

**పనులు పర్యవేక్షించిన తోటకూర అజయ్ యాదవ్,కొత్త కిషోర్ గౌడ్**



**మేడిపల్లి,ఆకాంక్ష:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్ కాలనీ సీసీ రోడ్ పనులు చురుకుగా సాగుతున్నాయి.ఈ సందర్భంగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డిప్యూటీ మేయర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ సుమన్ నాయక్,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,7డివిజన్ ఇంచార్జ్ ఫకీర్ హరినాథ్ రెడ్డి తదితరులు సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. మంచి నాణ్యత ప్రమాణాలతో సిసి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు తోటకూర అజయ్ యాదవ్ సూచించారు. అనంతరం ఆంజనేయ నగర్ కాలనీవాసులు తరపున మేయర్ డిప్యూటీ మేయర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయ నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు ఫణి కిషోర్ రెడ్డి, సత్యనారాయణ ,ఉపాధ్యక్షులు నర్సయ్య,మాజీ ట్రెజరర్ రమేష్ , భగవంతు గౌడ్,మల్లికార్జున్ రెడ్డి , గజేంద్ర మోహన్, సురేష్, లింగేశ్వర రావు ,సతీష్,శంకర్ , వాసుదేవ్,వెంకట రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో చనిపోయిన వ్యక్తికి ఐదు లక్షల నష్టపరిహారం.



**ఆకాంక్ష, మే 13, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :** నారాయణపేట జిల్లా కోస్గి మండలంలో దిపూర్ గ్రామానికి చెందిన వల్పాల్ చెన్నయ్య విద్యుత్ షాక్ గురై రైతు చనిపోయిన విషయం తెలిసిందే. అతని భార్య భగవతమ్మకు నారాయణపేట విద్యుత్ శాఖ కార్యాలయంలోని జేఈఓ ఇన్చార్జి మొగలప్ప 50,0000 ఐదు లక్షల చెక్కును అందజేశారు. ఇందులో 50,000 వేల చెక్కు ఇవ్వగా మిగిలిన రూ. 4.50,000 వేల నాలుగు సంవత్సరాల వరకు ఫిక్స్ డిపాజిట్ చేసారు. ఇట్టి కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘం జోనల్ కార్యదర్శి వెంకోబ, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శాసముల బాలప్ప జిల్లా కోశాధికారి పటేల్ రంగారెడ్డి, జిల్లా సహా కార్యదర్శి ప్రభు విస్కీ పగిడి మారి, గ్రామ అధ్యక్షుడు నాగార్జున, మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, నారాయణపేట పట్టణ అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప,విద్యుత్ అధికారి జంగిడి మల్లేష్ బికేస్ ఉపాధ్యక్షుడు గొడుగు లక్ష్మీనారాయణ, పట్టణ కార్యదర్శి అంజప్ప యాదవ్, పట్టణ ఉపాధ్యక్షుడు తంగు విశ్వనాథ్ రెడ్డి, బహార్ పేట్ నరసింహ, శర్మపల్లి గ్రామ అధ్యక్షుడు వీరప్ప,అవంగాపురం అధ్యక్షుడు బాలప్ప, కోస్గి వల్పల్లి చంద్రశేఖర్ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అన్యాయం.




**ఆకాంక్ష, మే 13, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :** జోగులాంబ గద్వాల జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరిపించి పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ను ఎంపిక చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ విషయం పై అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారనాయకుల వెంట ఉన్న ఇండ్లు ఉన్న వ్యక్తులకు డబ్బులు తీసుకొని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉండే ఇందిరమ్మ కమిటీల నాయకులు ప్రతిపాదించిన వారికే ఇండ్లు కేటాయించి నిజమైన పేదలకు అన్యాయం చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల సిఫారసు లెటర్లతో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అన్యాయం జరుగుతుందన్నారు. అధికారులు దృష్టిలో ఉంచుకొని అధికార పార్టీ నాయకులు పెట్టే ప్రలోభాలకు గురికాకుండా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పేదలకు న్యాయం చేయాలనీ అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాము, బీచుపల్లి, దానం, నరేష్, బాలస్వామి, రవి, నర్సిములు, లక్మన్న, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టుకున్న పోలీసులు




**ఆకాంక్ష, మే 13, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :** జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా కేంద్రంలోని లోని వ్యవసాయ మార్కెటింగ్ సమీపంలో అనుమానస్పదంగా తిరుగుతున్న బషీర్ ను తనిఖీ చేయగా 680 గ్రాములు గంజాయి పట్టుబడినట్లు టౌన్ ఎస్సై కళ్యాణ్ కుమార్ తెలిపారు.వివిధ రాష్ట్రలకు ఇతను సరఫరా చేస్తున్నట్లు సమాచారం ఇతని స్వస్థలం జోగులాంబ గద్వాల జిల్లా చింతలపేట కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఇతడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

**రామగిరి(ఆకాంక్ష న్యూస్) :** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో గురువారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా రామగుండం-3 ఏరియా ఉపరితల గనులలో ఖాళీగా ఉన్న టెక్నిషన్లను, సూపర్వైజర్లను అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో పని చేస్తున్న సీనియర్



సీనియర్ టెక్నీషియన్లకు అవకాశం కల్పించడం, అడ్రియాల లాంగ్ వాల్ గనిలో పనిచేస్తున్న వారికి గమ్ షూస్ కంపనీ ఇవ్వడం, నూతన ఎస్.డి.ఎల్, ఎల్.హెచ్.డి లు కొనుగోలు చేయడం, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో అందరికీ అలవెన్సు ఇవ్వడం, ఓసిపి-1, ఓసి పి- 2 లలో గ్రేడర్స్, డోజర్స్ , వాటర్ ట్యాంకర్స్ అవలబులిటి పెంచి అందుబాటులో ఉంచడం, సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఓపెన్ జిమ్ పరికరాలు అమర్చడం, పబ్లిక్ పార్క్ లో పిల్లలు ఆడుకునేందుకు జారుడు బల్లలు, కుర్చీలు మొదలగు పరికరాలు అమర్చడం, మోటర్ వెహికిల్ డ్రైవర్లలకు బూట్లు ఇవ్వడం, కాలనీ, గనుల వద్ద కోతుల బెడతాను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవడం, లాంటి ఎనిమిది అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు వై.వి.రావు, డి.తిరుపతి రావు, గంగాధర్, రాజు, ఎస్వోటు జిఎంలు బండి సత్య నారాయణ, బి.వి. సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్.వి.ఫాంటింగ్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, ఉదయభాస్కర్, చంద్ర శేఖర్, అధికారులు మతీన్ హుస్సేన్, షబిరోద్దిన్, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పరేషాన్ లో పంచాయతీ కార్యదర్శులు

- వేళా పాల లేని విధులు
- కుటుంబాలకు కూడా దూరం
- నిధులు లేక నీరసం
- పని ఒత్తిళ్ల అప్పుల కుప్పలు
- అన్ని పనులకు వారే..
- తీవ్ర ఒత్తిడిలో కార్యదర్శులు



**హన్మకొండ(ఆకాంక్ష న్యూస్) :** హన్మకొండ జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. నిర్దిష్టమైన పనిగంటలు లేక రాత్రింబవాళ్లు శ్రమించాల్సి వస్తోంది. పాలనపరంగా ఏ చిన్న పొరపాటు జరిగినా కార్యదర్శులే బలి అవుతున్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత పంచాయతీ కార్యదర్శులు పనిఒత్తిడి తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏడాదికాలంగా పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో అన్నీ తామై వ్యవహరిస్తున్న కార్యదర్శులకు పనిబారం పెరిగి పోతోంది. రోజువారీ విధులతో పాటు సర్వేలు, ప్రభుత్వ పథకాలకు సంబందించిన జాబితాలు సిద్ధం చేయడం తలకు మించిన భారంగా మారుతోంది. దీనికి తోడు నిధులు లేక సమస్యలు పరిష్కారం కాక, ప్రజలకు సమాధానం చెప్పలేక కార్యదర్శులు సతమాతం అవుతున్నారు. పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థ సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత వారికష్టాలు మరింత ఎక్కువ అయ్యాయని చెప్పుకోవచ్చు. దీంతో పంచాయితీ కార్యదర్శులు పరేషాన్ అవుతున్నట్లు వారు వాపోతున్నారు. జిల్లాలో గత ఏడాది ఫిబ్రవరి ఒకటవ తేదీతో పంచాయతీల గడువు ముగిసింది. ప్రభుత్వం సర్పంచుల స్థానంలో మండల స్థాయి అధికారులను గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా నియమించింది. కానీ గ్రామాలకు నిధులు లేకపోవడంతో వీధిదీపాల ఏర్పాటు పారిశుధ్యం మెరుగు, మంచినీటి సరఫరా వంటి ప్రధాన సమస్యలు పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శులకు ఆర్థిక భారం తప్పడం లేదు. లక్షలాది రూపాయలు అప్పులు చేసి పంచాయతీ బండిని నెట్టుకొస్తున్నారు. సమయపాలన లేకుండా ప్రభుత్వం కార్యదర్శులతో పని చేయిచుకోవడం మూలంగా వారు తమ తమ కుటుంబాలతో కనీస సమయం కూడా గడిపే వీలుకూడా లేకుండా పోతోంది. అందువల్ల వారు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. ఉదయం తొమ్మిది గంటల లోపే గ్రామపంచాయతీ చేరాలనే కఠిన నిబంధన ప్రభుత్వం విధించడంతో ఇక తప్పదు అన్న విధంగా తమ విధులకు హాజరు అవుతున్నారు. నిర్దేశిత సమయం లోగా చేరుకొని లైవ్ లొకేషన్ ద్వారా ఫోటోలు అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. సమయం మించిపోతే అధికారులతో ఇబ్బందులు, మాటలు పడాల్సి వస్తుందని కనీసం అల్పాహారం కూడా సరిగా చేయకుండా హడావుడిగా, ఆగమేఘాలపై గ్రామాలకు చేరుతున్నారు. ఈ క్రమంలో కొందరు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. స్మశాన వాటిక, క్రీడా ప్రాంగణం, గ్రామాల్లో మురికి కాలువల పారిశుధ్యం, రోడ్ల పరిశుభ్రత...... ఇలా చెప్పుకుంటూ పోతే పదుల సంఖ్యల్లో ఉదయం లేవగానే ఆయా పనులను పరిశీలించడంతో పాటు ఉన్నతధికారులకు ప్రస్తుత స్థితిగతులు తెలియజేయాల్సి రావడంతో ఒక నిమిషం తేడా వచ్చినా ఎక్కడ అధికారులతో దండకం వినాల్సి వస్తుందో అని బిక్కుబిక్కు మంటూ తమ విధులకు పరుగులు పెడుతున్నారు.

**పని ఒత్తిడితో ఇబ్బందులు :**

పంచాయతీ కార్యదర్శులు పని ఒత్తిడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లుగా తెలుస్తోంది. కొందరైతే అసలు ఈ ఉద్యోగానికి ఎందుకు వచ్చామా అని తలలు పట్టుకుని మధన పడుతున్నారు. గ్రామపంచాయతీ యొక్క అన్నివిధులు వీరే నిర్వర్తించాల్సి ఉండటం వల్ల తీవ్ర ఒత్తిడికి గురవుతున్నామని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. పారిశుధ్య నిర్వహణ తో పాటు పన్నుల వసూలు వారికి మెడపై కత్తిలా వేలాడుతోంది. పన్నులు వసూలు చేయడానికి కఠిన చర్యలు తీసుకుంటే ఆయా గ్రామాల్లోని నాయకులు పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారు. దీంతో అటు ఉన్నత అధికారులకు సమాధానం చెప్పలేక ఇటు గ్రామాల్లోని నాయకులను ఏమి అనలేక తీవ్ర మనోవ్యధకు గురి అవుతున్నామని పలువురు కార్యదర్శులు తమ గోడు వెళ్ల బోసుకుంటున్నారు. పంచాయతీ ఖాతాల్లో డబ్బులు లేక అత్యవసర పనులకు ఖర్చులు లేక సతమాతం అవుతున్నారు. పైపుల లికేజిల మారమ్మత్తులు, పంచాయతీ ట్రాక్టర్ నెలవారీ ఇన్ స్టాల్ మెంట్లు, గ్రామాల్లో విద్యుత్ దీపాలు, వాటి బకాయిలు, ఇవన్నీ నెలనెలా ఖచ్చితంగా చెల్లించాలి. ఇప్పటికే ఒక్కో గ్రామపంచాయతీ యాభై వేల నుండి రెండు లక్షల రూపాయల వరకు అప్పులు చేసి కార్యదర్శులు నెట్టుకొస్తున్నారు. పంచాయతీల భారమంతా కార్యదర్శుల పైనే పడుతోంది.ఇటీవలే సమావేశం అయిన కార్యదర్శుల యూనియన్ నాయకులు ఇకపై సొంతంగా డబ్బులు పెట్టుకోవద్దని నిర్ణయించినట్టుగా తెలిసింది. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి ఒక నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అనేది ఉంటుందని, కానీ మాకు మాకు అదేదీ లేదని కార్యదర్శి ఒకరు వాపోయారు. పంచాయతీల్లో చేయాల్సిన విధులతో పాటు బయటి పనులకు కూడా వీరినే వాడుతోంది.ఈ విధానాలు చూస్తున్న కొందరు నూతన కార్యదర్శులు వీరి ఉద్యోగం ఇంత ఘోరంగా ఉంటుందా అని అశ్చర్యం మరియు ఆందోళనని వ్యక్తం చేస్తున్నారు. ఒకపని అయిపోయిన తర్వాత మరోపని, మరోపని అయిపోయాక ఇంకొకపని అంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతీ సంక్షేమ పథకంలో పంచాయతీ కార్యదర్శులను బాధ్యులు చేస్తున్నారు.దీంతో వారు చేసేదేం లేక అయిష్టంగా పథకాల విధులు నిర్వర్తిస్తున్నారు. ఒకప్పుడు కార్యదర్శులు పంచాయతికి సంబందించిన విధులు మాత్రమే నిర్వహించారు. పన్నుల వసూలు, పంచాయతీ ఆదాయ వ్యయాల నిర్వహణ, జనన మరణాల ధ్రువీకరణ పత్రాల జారీ, ఇంటి నిర్మాణ అనుమతులు, గ్రామ పంచాయతీ తీర్మాణాలు, పారిశుధ్య నిర్వహణ ఇలాటివి ఉండేవి. ఇప్పుడు వీటికి తోడుగా అదనంగా ప్రకృతి వనాల నిర్వహణ, స్మశాన వాటిక, క్రీడా ప్రాంగణాల నిర్వహణ, తదితరాలను చూస్తున్నారు.ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులు తమ డిపార్ట్మెంటుకు సంబంధం లేకుండా విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కులగనన, రేషన్ కార్డుల సర్వే, ఇందిరమ్మ ఇండ్ల సర్వే, భూముల సర్వే తదితర పనులకు సైతం వీరినే పురామాయిస్తున్నారు. సంక్షేమ పథకాల సర్వే నిర్వహించినపుడు వారి చేతిలో లేని విషయాలు కూడా ప్రజలు నమ్మి ఆ పథకాలు వారికి దక్కక పోతే తమనే నిందించే ప్రమాదం ఉందని కార్యదర్శులు భయపడుతున్నారు. గ్రామాల్లో తిరిగేది మేమే కాబట్టి ప్రజల నుండి వ్యతిరేకత వస్తుందని వారు చెబుతున్నారు. పంచాయతీ కార్యదర్శులకు అదనపు పనిబారం నుండి మినహాయింపు ఇచ్చి ఒత్తిడి తగ్గించాలని ఇటీవలనే మంత్రి సీతక్కను కలిసి కోరారు. ఇప్పటికైనా తమ పని ఒత్తిడిని ప్రభుత్వం తగ్గించాలని జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు కోరుతున్నారు.

# సింగరేణిలో వసూల్ రాజా...

- గైహాజర్ పేరుతో కార్మికుల నుండి లక్షల రూపాయల వసూళు
- అందరి అధికారులను నేనే చూసుకుంటా మీరు ఎంత ఇస్తారు...

**ఆకాంక్ష డెస్క్ :** సింగరేణిలో అధికారి వసూల్ రాజా అవతారం ఎత్తాడు. కార్మికుల వద్ద నుండి అందిన కాడికి దండుకుంటూ ఉన్నతాధికారుల పేరుతో ఇష్టారాజ్యంగా చలామణి అవుతు కార్మికులను బెదిరింపులకు గురి చేస్తున్నాడు. రామగుండం రీజియన్ లోని ఒకానొక గనిలో పనిచేస్తున్న ఓ అధికారి వివిధ కారణాలతోనో లేక అనారోగ్య సమస్యలతోనో విధులకు హాజరు కాలేకపోయినా కార్మికులకు ఛార్జి మెమోలు జారీ చేస్తూ ఉద్యోగంలో నుంచి తొలగిస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నట్లు కొంతమంది కార్మికులు వాపోతున్నారు. ఈ మధ్యకాలంలో ఒకానొక గని నుండి మరొ గనికి బదిలీపై వచ్చిన సదురు అధికారి ఏమాత్రం మొహమాటం లేకుండా వసూళ్లకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది. తనకు ఎంతో మంది అధికారుల పరిచయాలు ఉన్నాయని కొత్తగూడెం వరకు అంతా నేనే చూసుకుంటా నాకు లక్ష రూపాయలు ఇస్తావా అంటూ ఓ కార్మికుడితో సదురు అధికారి ఫోన్ లో బేరసరాలు ఆడిన ఆడియో ఆకాంక్షకు చిక్కింది.. ప్రస్తుతం అధికారి గనిపై సొంత కంప్యూటర్ ను సైతం వినియోగిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. దీనిపై ఆకాంక్ష న్యూస్ లో పూర్తి కథనం...



# మృత్యురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం.

## బిఆర్ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి.



**వికారాబాద్, మే 13, (ఆకాంక్ష):** మర్పల్లి మండల పరిధిలోని ధమాస్తాపూర్ గ్రామానికి చెందిన ఎండి. బిస్మిల్లా బి అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అంత్యక్రియల కోసం రూ. 5000 ఆర్థిక సహాయం అందజేయించారు. ధమాస్తాపూర్ మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి మృత్యురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎల్లా రెడ్డి, గ్రామ సీనియర్ నాయకుడు శివ కుమార్ యాదవ్, మైనారిటీ నాయకులు ఎండీ సళ్ళు, ఎండీ ఖాదీర్, ఎండీ ఖాళిల్, ఎండీ బషీర్ లాల్, మొహ్మద్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కాంటా పెట్టడం లేదని రోడ్డెక్కిన ఎక్కిన రైతులు...

## ఐకెపి కొనుగోలు కేంద్రంలో రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం...



**సిరిసిల్ల (ఆకాంక్ష న్యూస్) :** ధాన్యం కాంటా పెట్టడం లేదని రైతులు రోడ్డెక్కి అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగిన సంఘటన రాజన్న జిల్లా సిరిసిల్ల తంగళ్ళపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పలువు రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం నుంచి తీసుకువెళ్లిన వడ్లను కేటాయించిన రైస్ మిల్లులకు అన్లోడింగ్ చేయడం లేదని కొనుగోలు కేంద్రంలో ఉన్న వాటిలను తీసుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన సన్న వడ్లకు డబ్బులు చెల్లించలేదన్నారు. ఒక తంగళ్ళపల్లి మండలంలోని ఉన్న సన్న వడ్లను ఎందుకు పెండింగ్ పెడుతున్నారని వారు ప్రశ్నించారు వెంటనే కొనుగోలు కేంద్రంలో ఉన్న మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసి నగదును వేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని సన్న వడ్లను పూర్తిగా కొనుగోలు చేయడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రైతులు జిల్లాలోని సిరిసిల్ల సిద్దిపేట ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పడంతో రైతులు శాంతించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల ఆందోళన.

**ఖానాపూర్(ఆకాంక్ష న్యూస్) :** ఖానాపూర్ మండలంలోని ఎర్వ చింతల్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు ధాన్యాన్ని ఇష్టానికి తూకం వేస్తున్నారని రైతులు మంగళవారం ఆందోళన చేపట్టారు. పిఎసిఎస్ నిర్వహకులను రూములో బంధించి గెరావ్ చేశారు. తక్షణమే అధికారులు స్పందించి పిఎసిఎస్ నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని, ధాన్యం అదనంగా తూకం వేయకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.తక్షణమే రైతులు ఎదుర్కుంటున్న సమస్యను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుబి ..

# ఓసీపీ-5 ఈ.పి.ఆపరేటర్ల రెస్ట్ షెల్టర్ లో ఏ.సి పెట్టుకునేందుకు అనుమతి ఇవ్వండి.

## ఓసీపీ-5 ప్రాజెక్టు మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చిన ఈ.పి.ఆపరేటర్లు.



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని ఓసీపీ-5 లోని ఈ.పి ఆపరేటర్ ల రెస్ట్ షెల్టర్ లో ఏ.సి ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని మంగళవారం ప్రాజెక్టు మేనేజర్ కు రిలే సి కి చెందిన ఈ.పి.ఆపరేటర్ లు వినతి పత్రం అందజేశారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా రెస్ట్ షెల్టర్ లో ఫ్యాన్ గాలి వల్ల వడ గాలి రావడంతో ఆపరేటర్ లు అస్వస్థతకు గురౌతున్నారని, ఇట్టి ఏ.సి ని తమ సొంత ఖర్చులతో ఏర్పాటు చేసుకుంటామని దీనికి సంబంధించిన అనుమతి ఇవ్వవలని ఈ.పి.ఆపరేటర్లు ప్రాజెక్టు మేనేజర్ ను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, ఏఐటియుసి సీనియర్ నాయకులు గండి ప్రసాద్, రాయుడు శ్రీనివాస్, చింతపండు సత్యనారాయణ తో పాటు రిలే సి ఈపీ ఆపరేటర్స్ పాల్గొన్నారు .

# లారీని ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి...

**మహబూబాబాద్ జిల్లా(ఆకాంక్ష న్యూస్) :** లారీని ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... పర్వతగిరి మండలం ఈదుల గడ్డ తండా కు చెందిన ధారావత్ రామ్ ధన్ (45)లు తన ద్విచక్ర వాహనంపై మంగళవారం తొర్రూరు నుండి తిరుమలగిరి వైపు డికే తాండకు వెళ్తున్న సమయంలో ముందుగా వెళ్తున్న కారును ఓవర్టెక్ చేసే ప్రయత్నంలో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు మృతునికి భార్య తో పాటు ముగ్గురు కుమారులు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్యోగాల పేరుతో టోకరా...

## నిరుద్యోగుల నుండి పది లక్షల వరకు వసూళ్లు... నిందితులను అరెస్టు చేసి కటకటాల్లోకి పంపిన పోలీసులు...



**నల్గొండ జిల్లా (ఆకాంక్ష న్యూస్) :** నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఉద్యోగాల పేరుతో ఒక్కొక్కరి వద్ద వేల రూపాయలను వసూలు చేసిన ఇద్దరిని నల్గొండ జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు.నల్గొండ జిల్లాలోని తిప్పర్తి పోలీస్ స్టేషన్ లోఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీసులు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పి శివరాం రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ పట్టణంలోని పద్మా నగర్ కు చెందిన మహమ్మద్ నజీర్, ఓల్డ్ సిటీకి చెందిన గాజుల జ్యోతి ఇద్దరు కలిసి గత కొంతకాలంగా నిరుద్యోగ మహిళలకు జిల్లా కోర్టులో కాంట్రాక్టు కింద అటెండర్ ఉద్యోగాలను ఇప్పిస్తామంటూ ఒక్కొక్కరి వద్ద నుండి సుమారుగా 50వేల రూపాయలు వసూలు చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తిప్పర్తి మండలం ఇడ్లూరు కు చెందిన హెప్సీబా అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకు నిందితులిద్దరూ సుమారుగా 31 మంది నిరుద్యోగుల వద్ద నుండి 10.32 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు తేలిందని పోలీసులు తెలిపారు. నిందితులపై ఇప్పటికే తిప్పర్తి పోలీస్ స్టేషన్ లో నాలుగు కేసులు, నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మూడు కేసులు నమోదైనట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు ఒక ద్విచక్ర వాహనం పదివేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నామని వివరాలను వెల్లడించారు.



# డ్రైన్లో త్రాగునీటి పైప్లైన్లు ఉండరాదు

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ, ఆకాంక్ష:** ప్రజలకు త్రాగునీటి సరఫరా చేసే విషయంలో అశ్రద్ధ వహించరాదని, ప్రత్యేకంగా డ్రైన్లలో త్రాగునీటి పైప్లైన్లు ఉండరాదని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశించారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 30 డివిజన్ దేవీనగర్, జివిఆర్ నగర్ పరిసర ప్రాంతాలని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రైన్లో త్రాగునీటి పైప్లైన్లు ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పైప్లైన్లు విడిగా పెట్టి త్రాగునీటి సరఫరా లో డ్రైన్లో కలవకుండా చూసుకునేటట్టు అధికారుల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎమినిటీ సెక్రటరీలు ప్రతిరోజు త్రాగునీటి శుద్ధత పరీక్షలు చేయడమే కాకుండా వారి వారి వార్డులలో పర్యటించి డ్రైన్లలో ఎటువంటి త్రాగునీటి పైప్లైన్ కలవకుండా చూసుకోవాలని, వారు అధికారులకు ప్రతిరోజు నివేదికను సమర్పించాలని అధికారులు ఎప్పటికప్పుడు నివేదికను పర్యవేక్షించాలని ఆదేశించారు.ఆ వార్డ్ లో ఉన్న సమస్యలన్నీ క్షేత్రస్థాయిలో తెలిసేందుకు అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ద్విచక్రవారంపై వార్డు మొత్తం పర్యటించి, ఆ వార్డులో గల పారిశుద్ధ్య నిర్వహణ, కన్స్ట్రక్షన్ అంటే డెమోలిషన్ వ్యర్థాల సమస్యలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని, అధికారులతో ఆదేశించారు.జివిఆర్ నగర్లో నిర్మాణం జరుగుతున్న ఎలివేటెడ్ సర్వీస్ లెవెల్ రిజర్వాయర్ మరియు డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేశానికి ధైర్యం ఇవ్వాలి..

## జనసేన పిలుపు మేరకు మోపిదేవి దేవస్థానంలో ఎంపీ, ఎమ్మెల్యే పూజలు ■ జనసేన ఆధ్వర్యంలో భారీ జాతీయ పతాకంగా తిరంగా ర్యాలీ

**మోపిదేవి, ఆకాంక్ష:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం ఆలయానికి వచ్చిన ఎంపీ, ఎమ్మెల్యేకు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి పుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శించుకుని దేశం కోసం, సైన్యం కోసం ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం మోపిదేవి పురవీధుల్లో భారీ జాతీయ పతాకంతో తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ పెహల్గామ్ ఘటనతో దేశం దిగ్భ్రాంతికి గురైందన్నారు. ఉగ్రవాద దుశ్చర్యకు బలైన రాష్ట్ర వాసులకు జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆర్థిక సహాయం చేశారన్నారు. ఆపరేషన్ సింధూర్ లో ప్రాణాలు కోల్పోయిన రాష్ట్ర సైనికుని కుటుంబానికి పవన్ కళ్యాణ్ స్వంతంగా రూ.25 లక్షలు అందించారని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ఎవరైనా భారత్ జోలికి వస్తే ఏం చేయగలమో నిరూపించామన్నారు. అయినా కవ్వింపు చర్యలకు పాక్ పాల్పడుతున్న నేపథ్యంలో దేశ ప్రధానికి, సైన్యానికి ధైర్యం, స్ఫూర్తి ఇవ్వాలని సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు చేసినట్లు తెలిపారు.ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ యువతలో దేశ భక్తి ప్రేరేపించేందుకు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. పెహల్గామ్ ఘటనపై దేశంలో మొట్టమొదట




స్పందించిన పార్టీ జనసేన అని తెలిపారు. సైన్యానికి ఇతోధిక బలం, భారత ప్రభుత్వానికి ఆశీస్సులు పుష్కలంగా ఇవ్వాలని సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు చేసినట్లు తెలిపారు. దేశ రక్షణకు మోపిదేవి స్వామి శక్తి, ఆశీస్సులు ఇవ్వాలని, ప్రధాని మోడీకి బలం, ఉత్తేజం ఇవ్వాలని పూజలు చేసినట్లు తెలిపారు. త్రివర్ణ పతాక రెపరెపలతో ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి కలిగించినట్లు తెలిపారు. ఎన్ని విపత్తులు వచ్చినా ఈ దేశాన్ని కాపాడుకోవాలని బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. ఒప్పందాలు ఉల్లంఘించడం పాకిస్తాన్ కు అలవాటు అని, ఈ స్థితిలో ప్రధానికి అండగా, సైన్యానికి మద్దతుగా నిలవాలని కోరారు. అవనిగడ్డ నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, శీలం అశ్విన్ కుమార్, డీసీఎంఎస్ చైర్మన్, నియోజకవర్గ బందరు నియోజకవర్గ ఇంచార్జి బండి రామకృష్ణ, పెడన నియోజకవర్గ ఇంచార్జి పంచకర్ల సురేష్, పామర్రు నియోజకవర్గ ఇంచార్జి తాడిశెట్టి నరేష్, ఏపీఐఐసీ డైరెక్టర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, పెనమలూరు నియోజకవర్గ నాయకులు ముప్పా రాజా, గుడివాడ నాయకులు సందు పవన్, ఘంటసాల, గన్నవరం ఏఎంసీ చైర్మన్లు తోట కనకదుర్గ, గరికిపాటి శివశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, విజయవాడ నాయకురాలు డాక్టర్ రాధికా మాధవి, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, చెన్నగిరి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శులు గాజుల శంకరరావు, కొండవీటి సునీత, ప్రాజెక్టు చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, నాగాయలంక డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు, పార్టీ మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, గుడివాక శేషుబాబు, చోడగం విమల్ కృష్ణ, కోన రాజశేఖర్, టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, రాజనాల వీరబాబు, బొందలపాటి వీరబాబు, సర్పంచులు మండలి ఉదయ భాస్కర్, డొక్కు నాగేశ్వరరావు, కనగాల వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి శ్రీదుర్గ, అరజా సంధ్యారాణి, ఎంపీటీసీలు బొప్పన భాను, సిద్ధినేని కుమార్ రాజా, కటికల వసంత్, సనకా వెంకట రాజేష్, టీసీ అధ్యక్షులు బడే భావన్నారాయణ, ఇజ్జినేని శివాజీ, చుండూరి శివాజీ, మత్తి నాగమల్లేశ్వరరావు, బండ్రెడ్డి నీలాంబరరావు, నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ సూదాని నందగోపాల్, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, ఏఎంసీ డైరెక్టర్ కోలపల్లి శ్రీవర్ష, మచిలీపట్నం పార్టీ నాయకురాలు పినిశెట్టి కుమారి, నాయకులు గుడివాక శివరావు, అడపా రాంబాబు, బాదర్ల లోలాక్షు నాయుడు, గోళ్ళ శ్రీనివాసరావు, మెరకనపల్లి నరేష్, బండ్రెడ్డి మల్లికార్జున్, బండ్రెడ్డి హరి, తుంగల నరేష్, గాజుల పోతురాజు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, పూతబోయిన కరుణ కుమార్, జరుగు ఆదినారాయణ, జరుగు పోతరాజు, కొండవీటి కృష్ణమూర్తి, కొండవీటి శ్రీనివాస్, సుగ్గన పవన్ కుమార్, మడమల రంజిత్, తోట కృష్ణాంజనేయులు, మత్తి సుబ్రహ్మణ్యం, పిరాటి శిరీష, ఆకుల వెంకట్రామయ్య, కాగిత రామారావు, కొల్లి వెంకటేశ్వరరావు (చినబాబు), ఉల్లి శేషగిరి, అరజా కిరణ్ కాంత్, మత్తి వంశీకృష్ణ, అరజా రాధిక, బచ్చు శ్రీహరి, బచ్చు వెంకట నారాయణ, తాడికొండ సాయితేజ, కమ్మిలి సాయి భార్గవ్, పసుపులేటి రవికుమార్, నెరుసు బుజ్జి, యక్కటి రామాంజనేయులు, నల్లమోతు వీరయ్య, కోసూరు శివ నాగ మల్లేశ్వరరావు, కోసూరు రామాంజనేయులు, బచ్చు వెంకటేష్, కూరాకుల చంద్రశేఖర్, రెడ్రౌతు కృష్ణబాబు, కోట సుబ్బారావు, యర్రంశెట్టి దామోదర్, తోట సోమశేఖర్, కొప్పనాతి అంజి, కడవకొల్లు రంగా, కూరేటి రాఘవ, జరుగు వెంకటేష్, యలవర్తి గోపీ, యర్రంశెట్టి సునీల్, తోట లక్ష్మణరావు, దామెర్ల నారాయణ, అప్పికట్ల వినోద్, యలవర్తి చిన్నా, కొట్టె విజయ్, కొండవీటి పాండురంగారావు, గంగిశెట్టి బాబూ రాజేంద్ర, పెద్దసంఖ్యలో జనసైనికులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్లాస్టర్ క్రికెట్ అకాడమీ జట్టు పై మచిలీపట్నం అండర్ - 12 అర్ సి బి జట్టు ఘన విజయం.

- సెంచరీతో దుమ్ము రేపిన రితీష్...
- వికెట్ల వేటలో 5 వికెట్లతో బ్లాస్టర్స్ కి బ్లాస్ట్ చేసిన రోషన్

**మచిలీపట్నం, ఆకాంక్ష:** క్రికెట్ ఫీవర్ మన దేశంలో ఏ స్థాయిలో ఉందంటే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.మచిలీపట్నం లో కోచ్ సుధాకర్ తర్ఫీదులో ఇప్పటికే కొందరు అద్భుతమైన ఆటగాళ్లను మచిలీపట్నం నుండి తయారుచేస్తున్న కోచ్ సుధాకర్ అండర్ 12 కేటగిరీలో టీమ్ ను తయారుచేసి గుంటూరు చెందిన ప్రముఖ అకాడమీ బ్లాస్టర్స్ క్రికెట్ క్లబ్ నుండి వచ్చిన టీం తో గుంటూరు స్టేడియం లో నిర్వహిస్తున్న టోర్నమెంట్ లో తలపడగా హొరాహోరీగా సాగిన మ్యాచ్ లో అర్ సి బి జట్టు ముందు తలవంచక తప్పలేదు.ఆద్యంతం నువ్వా నేనా అని సాగిన మ్యాచ్ లో బ్లాస్టర్స్ క్రికెట్ క్లబ్ ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ దిగి 50 ఓవర్లలో 276 గౌరవ ప్రద స్కోర్ సాధించి చేజింగ్ కి అర్ సి బి జట్టు ను ఆహ్వానించింది.తక్కువ వ్యవధిలో 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న జట్టును రితేష్, నవాజ్ ఆచితూచి ఆడుతూ 120 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టును విజయం వైపు నడిపించారు. చివర్లో కొంత ఉత్కంఠ నెలకొల్పినా



చివరికి అర్ సి బి జట్టును విజయం వరించింది. ఈ మ్యాచ్ తో ఆరూష్ జాషువా,నిహంత్, దివ్య, , అఖిల్, సరన్ డెబ్యూ చేశారు.

# జిల్లాలో గృహ నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించి ఇళ్ళ పూర్తి చేయాలి:జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ



**మచిలీపట్నం, ఆకాంక్ష:** జిల్లాలో గృహ నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించి ఈనెల 22వ తేదీ నాటికి 910 ఇళ్ళు పూర్తి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు.మంగళవారం మధ్యాహ్నం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గృహ నిర్మాణంలో జిల్లా రాష్ట్రంలోనే చాలా వెనుకబడి ఉండటంతో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 3 లక్షల గృహాలను పూర్తి చేయాలన్నది లక్ష్యం కాగా, జిల్లా లక్ష్యం 10000 ఇళ్లు పూర్తిచేయాల్సి ఉందన్నారు.గత ఏప్రిల్ నెల 16వ తేదీన జిల్లా కలెక్టర్ సమీక్షించినప్పుడు ఆర్. సి (రూఫ్ క్యాస్టింగ్) స్థాయిలో 506 గృహాలు, ఆర్.ఎల్. (పై కప్పు) స్థాయిలో 2, 033 గృహాలు ఉన్నాయన్నారు.ఇప్పుడు పురోగతి పరిశీలిస్తే కేవలం 237 గృహాలు మాత్రమే పూర్తి చేయడం సరికాదన్నారు.ఇకనైనా ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి ఎక్కువ పెండింగ్లో ఉన్న లేఅవుట్లలో లబ్ధిదారులు, ఇంజనీరింగ్ సహాయకులతో సమావేశాలు నిర్వహించి ఈనెల 22వ తేదీలోగా 910 గృహాలు పూర్తిచేసేలా వారిని ప్రోత్సహించాలన్నారు. అదనపు ఆర్థిక సహాయం ఎస్టీలకు 75,000, బి సి. ఎస్ సి లకు 50వేల రూపాయలు ప్రభుత్వం అందిస్తున్నప్పటికీ సరైన పురోగతి లేకపోవడం విచారకరమన్నారు.జిల్లాకు 13 కోట్ల రూపాయలు అదనపు ఆర్థిక సహాయం కింద నిధులు విడుదలైనప్పటికీ ఇప్పటివరకు కేవలం 72 లక్షల రూపాయలు మాత్రమే వినియోగించుకోవడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో చాలామంది ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలోని ఇంజనీరింగ్ సహాయకులతో సమీక్షలు సరిగా నిర్వహించలేదని, 80 శాతం మంది ఇంజనీరింగ్ సహాయకులు ఏమి పనిచేయడం లేదని తెలుస్తుందని, అందువల్లనే సరైన పురోగతి సాధించ లేదన్నారు.రాష్ట్ర సచివాలయం నుండి ఉన్నతాధికారులు 15 రోజులకు ఒకసారి జిల్లాల పురోగతిపై సమీక్షిస్తున్నారని జిల్లా మిగిలిన అంశాలలో పురోగతి సాధిస్తున్నప్పటికీ గృహ నిర్మాణంలో వెనకబడి పోవడంతో వారికి సమాధానం చెప్పడంలో చాలా ఇబ్బంది కలుగుతుందన్నారు.ఇకపై క్షేత్రాధికారులు వారానికి మూడుసార్లు గృహ నిర్మాణంపై ఇంజనీరింగ్ సహాయకులతో సమీక్షలు నిర్వహించి మంచి పురోగతి సాధించాలన్నారు. అంతేకాకుండా తాను కూడా ఇకపై గృహ నిర్మాణంలో పురోగతి సాధించేంతవరకు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తానన్నారు. ఇకనైనా మంచి పనితీరు కనపరచకపోతే అందుకు బాధ్యులైన వారిపై సస్పెన్షన్ వంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.గృహ నిర్మాణం లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేసి అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ అధికారి వెంకటరావు, ఐసిడిఎస్ పీడీ ఎంఎన్ వాణి, ఏపీఎంఐపీ పిడి విజయలక్ష్మి, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, బీసీ సంక్షేమ అధికారి రమేష్, జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనందకుమార్ మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు మునిసిపల్ కమిషనర్లు బాపిరాజు, మనోహరు, వెంకటేశ్వరరావు, పలువురు ఎంపీడీవోలు, గృహ నిర్మాణ సంస్థ డీఈలు ఏఈ లు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా 2025 యూత్ గేమ్స్ లో ఆంధ్రప్రదేశ్ కు తృతీయ స్థానం....



**విజయవాడ, ఆకాంక్ష:** ఖేలో ఇండియా 2025 యూత్ గేమ్స్ అండర్–18 కేటగిరీలో ఆల్ ఇండియా ఛాంపియన్‌షిప్‌లో 64 పాయింట్లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తృతీయ స్థానంలో నిలిచింది. ఈ విజయాన్ని సాధించడంలో కీలకపాత్ర పోషించిన అండర్–18 స్విమ్మర్లు తీర్ధ సామదేవ్, దేవ గణేష్, యజ్ఞ సాయి విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ధ్యానచంద్రను కలిశారు. కమిషనర్ స్విమ్మర్లను అభినందిస్తూ, వారు రాష్ట్రానికి గర్వకారణమని ప్రశంసించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్విమ్మింగ్‌లో సాధించిన ఘనత రాష్ట్రం గర్వించదగ్గ విషయం అని, వారి ప్రతిభకు విజయవాడ నగరపాలక సంస్థ తరఫున మద్దతు ఉండే విధంగా అన్ని విధాలా సహకరిస్తారని, భవిష్యత్తులో వారు మరింత ప్రగతి సాధించాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అఫ్ స్పోర్ట్స్ డాక్టర్ లత, ఎన్టీఆర్ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ ఐ. రమేష్, కృష్ణా జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ వి. వినోద్, సహాయక కోచ్ నితీష్, ఇతర కోచ్‌లు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమీక్ష సమావేశం



**విజయవాడ, ఆకాంక్ష:** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఉదయం కమిషనర్ ధ్యానచంద్ర గారి అధ్యక్షతన నూతన భవనంలోని మీటింగ్ హాల్లో రెవెన్యూ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన ఆధ్వర్యంలో వార్డ్ అడ్మిన్ సెక్రటరీలు పాల్గొన్నారు. ఈ సమీక్షలో నగరంలోని పన్ను వసూళ్ల స్థితి, వసూలు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, తదితర అంశాలు చర్చించారు.దఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పన్నులు నగర అభివృద్ధికి మూలస్తంభాలని, ప్రజల నుండి రావాల్సిన పన్నులను సకాలంలో వసూలు చేయడం ప్రతి అడ్మిన్ సెక్రటరీ బాధ్యతని, ప్రతి రోజూ వారు తమ విధుల్లో ప్రజల వద్ద నుండి పన్నులను వసూలు చేసే చర్యలు చేపట్టాలని, నగర అభివృద్ధి, పౌర సేవల నిర్వహణకు ఆర్థిక వనరులు అత్యవసరమని అని స్పష్టం చేశారు.సమావేశంలో అడ్మిన్ సెక్రటరీలు తమ పని సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ ధ్యానచంద్ర కి వివరించాగా, సెక్రటరీలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారి సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారు లను ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్లు హెలెన్, శ్రీనివాస్, శర్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



# సొంతూరులో పరిశ్రమలు పెట్టండి

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత....

**రొద్దంలో 59.37 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు భూమి పూజ**
**ఎంఎస్ఎంఈ పార్కులతో ప్రతి ఇంటి నుంచి ఓ వ్యాపారవేత్త**
**ఇదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్న మంత్రి సవిత**
**అన్ని నియోజక వర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు**
**జగన్ హయాంలో పారిశ్రామికంగా కుంటుపడిన ఏపీ**




**పెనుకొండ/రొద్దం, ఆకాంక్ష:** 'ఎక్కడెక్కడో పరిశ్రమలు ఏర్పాటు చేసే బదులు సొంతూరులో కంపెనీలు పెట్టండి.. మన ప్రాంతాల అభివృద్ధిలో భాగస్వాములవ్వండి.మన యువతకు ఉద్యోగిలిచ్చి.రాష్ట్రానికి, దేశానికి ఆదాయం వచ్చేలా సహకరించండి' అని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు, యువతకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి నుంచి ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నారని మంత్రి తెలిపారు. రొద్దంలో 59.37 ఎకరాల్లో ఏర్పాటు చేయబోతున్న ఎంఎస్ఎంఈ పార్కుకు మంత్రి సవిత మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీని పారిశ్రామిక హబ్ గా సీఎం చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా యువతను వ్యాపారవేత్తలుగానూ తీర్చిదిద్దే మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులు, ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొదటి దశలో 50 పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రొద్దంలో 59.37 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

### తొలి దశలో 20 ఎకరాల్లో...

రొద్దం ఎంఎస్ఎంఈ పార్కులో తొలి దశలో 20 ఎకరాల్లో చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. 115 పరిశ్రమలకు ఏడు సెంట్లు చొప్పున భూ కేటాయింపులు చేస్తున్నట్లు వెల్లడించారు. రూ.7 కోట్లతో రోడ్లు, కాలువలు, వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సాహవంతులైన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, యువకులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని మంత్రి కోరారు.

### సొంతూర్లో పరిశ్రమలు పెట్టండి.

రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. ముఖ్యంగా రాయలసీమను రతనాల సీమగా తీర్చిదిద్దడానికి అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఒకవైపు రాయలసీమలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తూనే, మరో వైపు సాగునీటి కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. అన్ని ప్రాంతాల్లోనూ పరిశ్రమల ఏర్పాటుకు ఎంఎస్ఎంఈ పార్కులను తమ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. కియా లాంటి అంతర్జాతీయ పరిశ్రమలను ఏర్పాటు చేయడంతో వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లా రూపురేఖలే మారిపోయాయన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, యువత ఎక్కడో పరిశ్రమలు ఏర్పాటు చేసే బదులు, సొంతూర్లోనే కంపెనీలు ఏర్పాటుకు ఎంఎస్ఎంఈ పార్కులు ఎంతగానో దోహదపడతాయన్నారు. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల అక్కడి యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ఇతర ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటు వల్ల వచ్చే ఆదాయం అక్కడి ప్రభుత్వాలకు, ప్రజలకు ఉపయోగపడతుందన్నారు. స్థానికంగా పరిశ్రమల ఏర్పాటు చేయడం వల్ల ఇక్కడి ఆదాయం...స్థానిక ప్రజలకు, ప్రభుత్వానికి లభ్యమవుతుందన్నారు.

### చంద్రబాబు రాకతో పారిశ్రామిక రంగానికి ఊతం...

గత వైసీపీ ప్రభుత్వం పారిశ్రామిక రంగాన్ని నిర్వీర్యం చేసిందని మంత్రి సవిత మండిపడ్డారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా అడ్డుకున్నారని, ఉన్న పరిశ్రమలను రాష్ట్రం నుంచి బయటకు పంపించేశారని అన్నారు. జే ట్యాక్స్ చెల్లించాలంటూ పారిశ్రామిక వేత్తలను వేధించారని, ఫలితంగా ఏపీలో పారిశ్రామికాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని అన్నారు. దీనివల్ల ఉద్యోగాల్లేక యువత రోడ్డున పడ్డారని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబునాయుడు మరోసారి అధికారంలోకి రావడంతో, పారిశ్రామిక రంగానికి ఊతమొచ్చిందని తెలిపారు. ఎందరో బడా పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వక్కలగడ్డ జంట క్రిమినల్ కేసులు కొట్టివేత.. కృష్ణాజిల్లా ఆరవ అదనపు జిల్లా జడ్జి తీర్పు....

**చల్లపల్లి, ఆకాంక్ష:** చల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు సంవత్సరాల క్రితం వక్కలగడ్డ గ్రామంలో జరిగిన పరస్పర క్రిమినకేసులలో ఇరువురు ముద్దాయిలపై నేరం రుజువు కాకపోవటంతో రెండు కేసులు కొట్టివేస్తూ కృష్ణాజిల్లా ఆరవ అదనపు జిల్లా జడ్జి పి. పాండురంగారెడ్డి మచిలీపట్నంలో మంగళవారం తీర్పులు చెప్పారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం గూడూరు కు చెందిన జి పవన్ కుమార్(35) మచిలీపట్నం ఇంగ్లీష్ పాలెం చెందిన ప్రైవేట్ కాలేజీలో లెక్చరర్ గా పనిచేస్తున్న మాగంటి నాగలక్ష్మి(28) అనే యువతితో ఐదు సంవత్సరాల క్రితం మచిలీపట్నం లో ప్రైవేట్ ఆస్పత్రిలో రోగులను పలకరించడానికి వచ్చి ఇరువురి మధ్య సినీ పక్కిలో ప్రేమ ప్రారంభమైంది. కొంతకాలం కలిసి తిరిగారు. 2020 మే 24వ తేదీన పవన్ కుమార్ నాగలక్ష్మి కలిసి చల్లపల్లి మండలం వక్కలగడ్డ గ్రామంలో ఒక గదిలో ఉండి ఇరువురి మధ్య వచ్చిన పరస్పర గొడవలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. మాగంటి నాగలక్ష్మి పై హత్యాయత్నం కేసు, పవన్ కుమార్ పై ప్రేమ పేరుతో వంచించాడని క్రిమినల్ కేసును అప్పటి చల్లపల్లి ఎస్సై పి.నాగరాజు రెండు కేసులను నమోదు చేశారు.కేసు విచారణలో ఇరువురు ప్రేమికుల తో పాటు ఇతర సాక్షులను విచారించి నిందితులపై తగిన సాక్షాదారాలు లేకపోవడంతో ఇరువురిపై కేసులు కొట్టివేస్తూ న్యాయమూర్తి పి. పాండురంగారెడ్డి తీర్పులు చెప్పారు.నిందితుల తరఫున లంకిశెట్టి బాలాజీ, పేర్ని సురేష్, జొన్నల వెంకట నాగరాజు న్యాయవాదులుగా వ్యవహరించారు.

## రోడ్డు ప్రమాదం లో గాయపడిన వ్యక్తి ని హాస్పిటల్ కు చేర్చిన వందేమాతరం టీమ్ఉచిత అంబులెన్సు



**తనకల్లు, మే 12, ఆకాంక్ష:** శ్రీ సత్యసాయి జిల్లా, తనకల్లు మండలం, గంగాసానిపల్లి దగ్గర ట్రాక్టర్ ఆటో డీ కొనడంతో కదిరి కి చెందిన నాగేంద్రకి గాయాలు అయిన విషయం వందేమాతరం టీం దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి వందేమాతరం టీమ్ ఉచిత అంబులెన్స్ లో తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించడం జరిగింది.

## బ్రిటిష్ వారి నిరంకుశత్వాన్ని ఎదిరించిన స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న.



**వీరులపాడు, ఆకాంక్ష:** జుజ్జూరు గ్రామం నందు మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్, వడ్డే ఓబన్న విగ్రహ దాత తమ్మిశెట్టి రాంబాబు, వడ్డెర సంఘ నాయకులు మరియు కూటమి నేతలతో కలసి వడ్డే ఓబన్న గారి నూతన విగ్రహావిష్కరణ మరియు బిసి సభా వేదికను ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.తెల్ల దొరల అక్రమ పన్ను వసూళ్లపై తిరుగుబాటు చేసిన దిశాలి శ్రీ వడ్డే ఓబన్నగారని.రేనాటి గడ్డపైన అలనాడు బ్రిటిష్ వారి పైన వీరోచిత పోరాటం చేసి నాటి బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడిన గొప్ప యోధుడు, తెలుగు ప్రజల గుండెల్లో కొలువై ఉన్న ఆంగ్లేయుల పాలిట సింహ స్వప్నం ఓబన్న.ముఖ్యంగా అధిక పన్నుల వసూళ్లకు వ్యతిరేకంగా మరియు రైతుల హక్కుల కోసం పోరాడిన పోరాట దిగ్గజం వడ్డే ఓబన్నగారని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలియజేశారు. ఎన్నికల ముందు బీసీ కాలనీ నందు చర్చలు జరపడానికి పెద్దలందరూ చర్చించుకోవడానికి ఆనాడు సభ వేదిక లేదని కోరగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగిన పది మాసాల కాలంలోనే బీసీ కాలనీ నందు సభా వేదికను నిర్మాణం చేసి ఈరోజు మీ అందరితో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తంగిరాల సౌమ్య తెలియజేశారు.

## అంగరంగ వైభముగా స్వామి వారి నిత్య కల్యాణం సింహాచలం....



**సింహాచలం, ఆకాంక్ష:** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## భక్తుల సేవలు ఎప్పటికప్పుడు మెరుగుపర్చాలి:ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**మోపిదేవి, ఆకాంక్ష:** మోపిదేవి శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పరిశీలించారు. దేవస్థానంలో ఉచిత అన్నదానం వంటశాలను పరిశీలించారు. భక్తులకు వడ్డించే ఆహార పదార్థాలు శుచి, శుభ్రతలతో నాణ్యతలో ఎక్కడా రాజీ లేకుండా తయారు చేయించాలని స్పష్టం చేశారు. భక్తులకు అందించే సేవలు ఎప్పటికప్పుడు మెరుగుపర్చాలని సూచించారు.అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా దేవస్థాన కోనేరు ప్రాంగణంలో దేవస్థానం నిధులు రూ.2.75 కోట్లతో నిర్మిస్తున్న రూములు, షాపింగ్ కాంప్లెక్స్ పనులు పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. పనులు జరుగుతున్న తీరును దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈఓ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆయనకు వివరించారు. వారి వెంట దేవస్థానం అధికారులు, సిబ్బంది ఉన్నారు.